మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

17వ వసంతంలోకి

ఆదివారం 30 జూన్ 2024 పేజీలు 8

# పాఠశాలలో మౌలిక వసతులు త్వరగా కల్పించాలి

## - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** అమ్మ ఆదర్శ పాఠశాలల కమి టీల ద్వారా పాఠశాలల్లో చేపట్టిన మౌలిక వసతుల కల్పన పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. శనివారం వెబెక్స్ ద్వారా ఎం.పి.డి. ఓ.లు, మండల స్పెషల్ అధికారులు, ఎం.అర్.ఓ. లు, ఎం.పి.ఓ.లు, ఇంజనీ రింగ్ అధికారు లతో అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా పాఠశాలల్లో చేపట్టిన పనులు మండలంల వారీగా సమీక్షించారు. మండలం వారీగా నిర్దేశించిన సమయం లోగా మిగిలిన పెండింగ్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల నాణ్యతలో రాజీ పడవద్దని ఆమె స్పష్టం చేశారు. పనులు నాణ్యత పరిశీలించి సంతృప్తికరంగా ఉంటేనే నిధులు చెల్లించాలని అన్నారు.పనులు పూర్తి చేసిన తర్వాత ఇంజనీరింగ్ శాఖల అధికారులు ఎం.బి.రికార్డు చేసి తదనుగుణంగా చెల్లింపులు చేయాలని ఆదేశించారు. మహబూబ్‌నగర్ అర్బన్‌లో పెండింగ్ లో ఉన్న పనులు మున్సిపల్ కమిషనర్, పంచాయతీరాజ్ ఈ.ఈ. సమన్వయం చేసుకొని పనులు త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. స్థానికసంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధిలో జడ్పీటీసీల కృషి అభినందనీయం

- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత
- త్వరలోనే ప్రత్యేక డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేస్తాం
- వనపర్తి జిల్లా పరిషత్ చివరి సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా.జి.చిన్నారెడ్డి






**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** జిల్లా ఏర్పడ్డాక మొదటి జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం (జడ్పీటీసీలు) వనపర్తి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపినందుని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా. జిల్లెల చిన్నా రెడ్డి కొనియాడారు. శనివారం ఉదయం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన చివరి సర్వ సభ్య సమావేశానికి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు . ఈ సందర్భంగా డా. చిన్నారెడ్డి సభను ఉద్దేశించి మాట్లాడుతూ పరిపాలన సౌలభ్యం, సత్వర అభివృద్ధి కొరకు చిన్న జిల్లాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అందులో భాగంగానే వనపర్తి జిల్లాగా 2016లో ఏర్పడిందన్నారు. 2019 లో కొత్తగా ఏర్పడిన జిల్లా పరిషత్ అందులో ఎన్నికైన స్థానిక సంస్థల ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు వనపర్తి జిల్లా అభివృద్ధికి ఎంతగానో కృషి చేసారని కొనియాడారు. ఇంకా మిగిలిపోయిన అభివృద్ధి పనులకు

మిగతా 2లో

# పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లాలో పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ సంబంధిత రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శనివారం సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో పెండింగ్ ధరణి సమస్యల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జూన్ 15 నుంచి జూన్ 28 వరకు పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకున్న చర్యలపై జిల్లాల వారీగా అడిగి తెలుసుకున్నారు. ఎన్ఆర్ఐ పట్టా పాస్ పుస్తకం, కోర్టు కేసు, కోర్టు వివాదంలో ఉన్న పట్టా పాస్ పుస్తకం, డేటా కరెక్షన్, జిపిఏ, ప్రొహిబిటెడ్ ప్రాపర్టీ, నూతన పట్టా పాస్ పుస్తకాల జారీ/ నాలా, ఖాతా మెర్జింగ్, భూ సంబంధిత ఫిర్యాదులు, నాలా పిపిబి, పెండింగ్ మ్యూటేషన్, సక్సెషన్, అర్బన్ ల్యాండ్ మొదలగు అంశాలపై వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ మాట్లాడుతూ, జిల్లాలో ధరణి దరఖాస్తుల పరిష్కారం వారం రోజుల్లో పూర్తి చేసి ఆన్ లైన్‌లో పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ ముసిని వెంకటేశ్వర్లు, ఆర్డీవో రామచందర్, అన్ని మండలాల తహసీల్దారులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# ధరణిలో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు

## - సిసిఎల్ఏ కమీషనర్




**నారాయణపేటటౌన్, మేజర్‌న్యూస్:** జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి పరిష్కారానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిత్తల్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శనివారం సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిత్తల్ హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో పెండింగ్ ధరణి సమస్యల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జూన్ 15 నుంచి జూన్ 28 వరకు పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకున్న చర్యలపై జిల్లాల వారీగా అడిగి తెలుసుకున్నారు. ఎన్ఆర్ఐ పట్టా పాస్ పుస్తకం, కోర్టు కేసు, కోర్టు వివాదంలో ఉన్న పట్టా పాస్ పుస్తకం, డేటా కరెక్షన్, జిపిఏ, ప్రొహిబిటెడ్ ప్రాపర్టీ, నూతన పట్టా పాస్ పుస్తకాల జారీ/ నాలా, ఖాతా మెర్జింగ్, భూ సంబంధిత ఫిర్యాదులు, నాలా పిపిబి, పెండింగ్ మ్యూటేషన్, సక్సెషన్, అర్బన్ ల్యాండ్ మొదలగు అంశాలపై వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ అందుబాటులో ఉన్న రికార్డులను పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ చేసిన తరువాత సంబంధిత ధరణి దరఖాస్తులను ఆన్లైన్లో అప్డేట్ చేసి డిస్పోజ్ చేయాలని సూచించారు. ఆధార్ బయోమెట్రిక్ వేలి ముద్ర స్వీకరణ సంబంధించి ఎల్ 0 పరికరాల వినియోగ గడువు ముగుస్తున్న నేపథ్యంలో జిల్లాలకు ఎల్ 1 బయోమెట్రిక్ పరికరాలు పంపడం జరిగిందని, వీటిని సరిగ్గా రీప్లేస్ చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ..జిల్లాలో ధరణి దరఖాస్తుల పరిష్కారం వారం రోజుల్లో పూర్తి చేసి ఆన్లైన్ లో పెండింగ్ ధరణి దరఖాస్తులు డిస్పోజ్ చేస్తామని తెలిపారు. జిల్లాలో 500 దరఖాస్తులు ఆర్డీఓ లాగిన్ లో ఉన్నాయని, ఒక వారం, పది రోజుల్లో క్లియర్ చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీవో మధుమోహన్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రోల్ మోడల్‌గా వంగూరు మండలం

## - ఎంపీపీ జెడ్పిటిసి ఎంపీటీసీలకు సన్మానం
## - సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**వంగూరు మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో రోల్ మోడల్‌గా వంగూరు మండలాన్ని తీర్చిదిద్దనున్నట్లు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తెలిపారు. వచ్చే నెల 4వ తేదీన జెడ్పిటిసి ఎంపీటీసీల పదవీకాలం పూర్తవుతున్న సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బీమమ్మ అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు ప్రజల మన్ననలు పొందాలన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా సంక్షేమ పథకాలు అందజేసి గ్రామాలలో అభివృద్ధి పనులను నిర్వహించి మంచి పేరును సంపాదించాలన్నారు. అటువంటి వారికి ఎప్పుడైనా ప్రజలలో ఆదరణ ఉంటుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత గ్రామమైన కొండారెడ్డిపల్లి గ్రామ అభివృద్ధి తో పాటు వంగూరు మండలము అన్ని రంగాలలో అభివృద్ధి చెందనున్నట్టు తెలిపారు. కేవలం మండలానికి పంచాయతీరాజ్ ఆర్అండ్‌బి శాఖల ద్వారా 80 కోట్ల నిధులతో రోడ్ల విస్తరణ మరమ్మతులు చేపట్టనున్నట్లు తెలిపారు. త్వరలో మండల కేంద్రంలో 29కోట్ల నిధులతో సమీకృత మండల కాంప్లెక్స్ నూతన భవనాలను నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు. పాత భవనాలను కూల్చి వేసి పోలీస్ స్టేషన్ భవనాన్ని ఇతర చోట నిర్మించి మిగతా అన్ని శాఖలకు సంబంధించిన కార్యాలయాలను అన్ని హంగులతో ఒకే దగ్గర నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు. దీంతో పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉంటాయని ఆయన అన్నారు. త్వరలో మహిళా గ్రూపులకు మండలానికి ఐదు కోట్ల చొప్పున రుణాలు అందజేయనున్నట్లు మంత్రి సీతక్క తెలిపినట్లు ఆయన అన్నారు. సీఎం ఆశీస్సులతో రోల్ మోడల్ మండలంగా వంగూరును రోల్ మోడల్ నియోజకవర్గముగా అచ్చంపేటను తీర్చిదిద్దనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే ఎంపీపీ జడ్పిటిసి ఎంపీటీసీలను వీడ్కోలు పలుకుతూ

మిగతా 2లో

# జిల్లా అభివృద్ధిలో జడ్పీటీసీల కృషి అభినందనీయం

(మొదటిపేజీ తరువాయి)

తమ వంతు సహకారం అందించి రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన జిల్లాగా అభివృద్ధి పరుస్తామని తెలియజేశారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు రిజర్వాయర్ కింద ఉన్న ప్రతి నిర్ధారిత ఆయకట్టుకు సాగు నీరు అందించేందుకు కృషి చేస్తుందన్నారు. వనపర్తి జిల్లాలో ఇప్పుడు ఉన్న సాగునీటి పథకాలకు అప్పటి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం ఒకేసారి ఏడువేల కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి ప్రాజెక్టుల ఏర్పాటుకు కృషి చేసిందన్నారు. ఆగస్టు 15 లోపు రైతుల రుణమాఫీ చేసి తీరుతుందని తెలియజేశారు. సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి మాట్లాడుతూ సమావేశము చాలా హుందాగా నిర్వహించారని అభినందించారు. సభ్యులు లేవనెత్తిన సమస్యలను అన్ని జిల్లా అధికారులు, జిల్లా యంత్రాంగం నోట్ చేసుకోవడం జరిగిందని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు. ప్రజాప్రతినిధులకు జిల్లా యంత్రాంగం ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు. మొదటి ప్రజా పరిషత్ కార్యవర్గ సభ్యులకు జులై 4తో గడువు ముగుస్తున్నందున సభ్యులందరికీ తన శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆర్ లోక్నాథ్ రెడ్డి మాట్లాడుతూ వనపర్తి జిల్లా మొదటి జిల్లా పరిషత్ కార్యవర్గానికి చైర్ పర్సన్ గా తనకు మొదటి అవకాశం రావడం పై సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా పరిషత్ చైర్పర్సన్ గా వనపర్తి జిల్లాకు అభివృద్ధి పథంలో నడిపేందుకు తన వంతు కృషి చేశానని అందుకు కార్యవర్గ సభ్యులు, జిల్లా అధికారులు ఎంతో సహకారం అందించారని అందుకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా పరిషత్ చైర్మన్ గా జిల్లాలో సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు ఉదయమే 7 గంటలకు గ్రామాలలో పర్యటించి సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు కృషి చేశానని చెప్పారు. ఈ సందర్భంగా మాజీ జడ్పి సీఈవో వెంకటరెడ్డి సేవలను కొనియాడారు. వనపర్తి జిల్లాలో ఎనలేని వనరులు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకొని పార్టీలకతీతంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిపేందుకు అందరం కలిసి సమన్వయంతో కృషి చేద్దామని పిలుపునిచ్చారు. వైస్ జడ్పి చైర్ పర్సన్ వామన్ గౌడ్, జిల్లా పరిషత్ కార్యవర్గ సభ్యులు అయిదు సంవత్సరాల కాలంలో తమ మండలాల అభివృద్ధికి సహకారం అందించిన జడ్పి చైర్ పర్సన్, ప్రజా ప్రతినిధులు, అధికారులకు ఒక్కొక్కరుగా తమ ధన్యవాదాలు తెలిపారు. ఇంకా కొన్ని మిగిలిపోయిన సమస్యలను జిల్లా కలెక్టర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు దృష్టికి తీసుకువచ్చారు. వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, వైస్ చైర్ పర్సన్ వామన్ గౌడ్, జడ్పిసి.ఈ.ఓ యాదయ్య, కార్యవర్గ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రంలో రోల్ మోడల్గా వంగూరు మండలం

(మొదటిపేజీ తరువాయి)



శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ ఠాగూర్ ఎంపీపీ బీమమ్మ లాలూ యాదవ్ జడ్పిటిసి కెవిఎన్ రెడ్డి తాసిల్దార్ కిరణ్మయి ఎంపీడీవో విజయభాస్కర్ ఎంఈఓ శంకర్ నాయక్ వైస్ ఎంపీపీ సంధ్యా నర్సింహారెడ్డి సింగిల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి జిల్లా కో ఆప్షన్ మెంబర్ హమీద్ ఎంపీటీసీలు సంబంధితశాఖలఅధికారులు పాల్గొన్నారు.

## జులై 1న సైకలింగ్ పోటీలు



**మాగనూరు మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అకాడమీ అడ్మినిస్ట్రేటర్ ఆఫీసర్ నందకిషోర్ గోకుల్, సైకిలింగ్ కోచ్ విజయభాస్కర్ రెడ్డి ఆదేశాల మేరకు జులై 1న సోమవారము ఉదయం 9 గంటలకు మాగనూరు మండలం నేరేడగ%శీ% గ్రామంలో, 5 కిలోమీటర్ల రోడ్ స్పీడ్ సైకిలింగ్ పోటీలను 12 నుండి 15 సంవత్సరాల మధ్య గల బాలురకు మాత్రమే, నిర్వహించి గెలుపొందిన బాలురను జులై 3, 4 తేదీలలో హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ సైకిలింగ్ అకాడమీలో, ప్రవేశం కొరకు జరుగు ఎంపిక సైకిలింగ్ పోటీలకు పంపుతామని జిల్లా సైకిలింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విశ్రాంత పి ఈ టి, బి. గోపాలం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సైకిలింగ్ పోటీలలో కృష్ణ, మాగనూరు మండలాల ఆసక్తిగల బాలురు పోటీలలో పాల్గొనవచ్చునని బి .గోపాలం తెలిపారు .ఈ సైక్లింగ్ పోటీలను మాజీ సర్పంచ్ అశోక్ గౌడ్ ప్రారంభిస్తారని బి.గోపాలం తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సైకిలింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం కార్యదర్శులు అమరేష్ రమేష్ దామోదర్ పాల్గొన్నారు.

# సీరియల్ కిల్లర్ అరెస్ట్

### - వెండి పట్టీలు స్వాధీనం - మీడియా సమావేశంలో ఎస్పీ డి. జానకి



**మహబూబ్నగర్, మేజర్న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా కెటిదొడ్డి మండలం చింతలకుంట గ్రామానికి చెందిన బోయ ఖాసీంఅయ్య అనే సీరియల్ కిల్లర్ను అరెస్ట్ చేసినట్లు మహబూబ్నగర్ ఎస్పీ డి. జానకి తెలిపారు. శనివారం మీడియా సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ సీనియల్ కిల్లర్ను అరెస్టు చేసిన భూత్పూర్ పోలీసుల ను అభినందించారు. ఆమె కథనం ప్రకారం చింతల కుంట గ్రామానికి చెందిన ఖాసీం కూలీ పని చేసేవారు. రెండున్నర సంవత్సరాల క్రితం గ్రామం వదిలి మహబూబ్నగర్కు వచ్చి ఉపాధి చేసుకొనేవారు. ఈక్రమంలో కూలీ పనిచేసి వచ్చిన డబ్బు అంతా తాగడానికి ఖర్చుచేసి బస్టాండ్లలో, ఫుట్పాత్ల మీద పడుకొనేవాడు. ముఖ్యంగా చెడు వ్యసనాలకు బానిసైయ్యాడు. ఆడవారికి డబ్బు ఇస్తాను అని ఆశ చూపి చెట్ల పొదల్లోకి తీసికెళ్ళి శారీరకంగా అనుభవించిన తర్వాత వారికి డబ్బులు ఇవ్వకుండా చంపాలని నిర్ణయించుకున్నాడు. ఒక నెల క్రితం టిడి గుట్ట లేబర్ అడ్డ వద్ద లక్ష్మీ అనే మహిళను ఖాసీం తీసుకొని అమిస్తాపూరం గ్రామం దాటిన తర్వాత పెద్ద బిడ్జివద్ద కొత్తగా నిర్మించిన బెస్మెంట్లలోకి పోయి పథకం ప్రకారం రాత్రి 11.00 ప్రాంతంలో లక్ష్మిని తన వద్ద ఉన్న టవాల్తో గొంతు బిగించి బ్లేడ్ తీసుకొని గొంతుకోసి ఆతర్వాత గ్రానైట్ రాయి తీసుకొని ముఖంపై మోది చంపినాడు. ఆ తరువాత కాళ్ళకు ఉన్న వెండి పట్టీలు తీసుకొని పరారి అయ్యాడు. నిందుతుడు ఖాసీంపై భూత్పూర్, హన్వాడ, వనపర్తి రూరల్, బిజినెపల్లి, మహబూబ్నగర్ రూరల్ పోలీస్టేషన్లలో వివిధ కేసులు ఉన్నాయి. కేసు పరిశీలించిన భూత్పూర్ సిఐ రామకృష్ణ, యస్ఐ శ్రీనివాసులు, సత్యనారాయణ, హెడ్ కానిస్టేబుల్లు యండి. జమీర్, నవీన్ కుమార్, ఇబ్రహీంలను జిల్లా ఎస్పీ జానకి అభినందించారు.

# రాజకీయాలకు అతీతంగా మహబూబ్నగర్ అభివృద్ధి

### : మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో చైర్మన్ ఆనంద్ గౌడ్



**మహబూబ్నగర్, మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రం అయిన మహబూబ్నగర్ మున్సిపాలిటి అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతితంగా ముందుకు వెళ్తాము అని మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ స్పష్టం చేశారు. స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సహకారంతో మున్సిపాలిటి వార్డులను అన్ని విధాలుగా తీర్చి దిద్దుతాము అని ఆయన తెలిపారు. శనివారం మున్సిపాల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో జరిగిన మున్సిపాల్ సర్వసభ్య సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో చైర్మన్ ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ గత టిఆర్యస్ ప్రభుత్వ హయాంలో కాగితాలకే అభివృద్ధి కార్యక్రమాలు పరిమితమైయ్యాయి అని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీస్సులతో స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి సహకారంతో మహబూబ్నగర్ మున్సిపాలిటిని అన్ని విధాలా అభివృద్ధి చేసుకుంటాము అని అన్నారు. ఇందులో రాజకీయాలకు ఎలాంటి తావు లేదు అన్నారు. ప్రతి సభ్యులు సమావేశంలో మాట్లాడితేనే సమస్యలు తెలుస్తాయి అన్నారు. ఏ వార్డులో ఏ సమస్య తీవ్రంగా ఉందో తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటాము అని ఆయన హామీ ఇచ్చారు. వర్షాకాలం సీజన్ ఉన్నందున లోతట్టు ప్రాంతాల్లో పేదల ఇళ్ళలోకి వర్షం నీరు రాకుండా మున్సిపల్ ఇంజనీయర్లు, సనిటైషన్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రస్తుతం మహబూబ్నగర్ మున్సిపాలిటి అభివృద్ధి కోసం ఎమ్మెల్యే ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో పనులకు సంబంధించి నిధులు మంజూరైయ్యాయి అని ఆ నిధులతో పనులు చేపట్టే విధంగా తొందరలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్ల నిర్మాణం, కమ్యూనిటి హాల్ల నిర్మాణం, తదితర అత్యవసర పనులను చేపట్టేందుకు టెండర్లు నిర్వహిస్తాము అని మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్, ఇంజనీర్లు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# దేశానికే తలమానికంగా నల్లమల అభివృద్ధి

### - టూరిజం హబ్, కృష్ణా నదిపై బ్రిడ్జ్, సమీకృత భవనాలు - ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ



**అమ్రాబాద్, మండలం మేజర్న్యూస్:** నల్లమల ప్రాంతాన్ని దేశానికే తలమానికంగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో ఎంపిపి అవుట శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన ప్రత్యేక జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. నల్లమల ప్రాంతంలోని పర్యాటక ప్రదేశాలను ఈనెల 5వ తేదీన మంత్రి జూపల్లి ఆధ్వర్యంలో 14 మంది ఎమ్మెల్యేలు, టూరిజం ఎండీ, కలెక్టర్, ఎస్పీ, డిఎఫ్ఓ లతో కూడిన బృందంతో రెండు రోజులు పర్యటించి టూరిజం హబ్ ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు తయారు చేయనున్నట్లు తెలిపారు. చిరకాల కలగా మిగిలిన ఉమ్మడి అమ్రాబాద్ సాగు నీరుకై లిఫ్ట్ ఇరిగేషన్ పనులు త్వరలో సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పనులు ప్రారంభిస్తామన్నారు. 5 ఎకరాలలో 29 కోట్ల వ్యయంతో సమీకృత భవన సముదాయం వంగూరులో ఏర్పాటు చేస్తున్నామని, అదే విధంగా అమ్రాబాద్, పదర మండలాల్లో కూడా ఏర్పాటు చేస్తామని అందుకు స్థలాన్ని పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఇతర మండలాలలో కూడా రెండవ విడతలో చేస్తామన్నారు. అమ్రాబాద్, పదర మండల కేంద్రాలలో 4 ట్రాక్ రోడ్లు, ప్రతి తండా, ప్రతి గూడెంలో బిటి రోడ్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ నెల రెండున మంత్రి సీతక్క ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని పలు మండలాలలో ఓపెనింగ్, శంకుస్థాపన కార్యక్రమాలతో పాటు, మహిళా స్వశక్తి కార్యక్రమంలో భాగంగా 30 కోట్ల రుణాలు మహిళా సంఘాలకు అందించనున్నట్లు తెలిపారు. అచ్చంపేట మోడల్ నియోజకవర్గంగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తామన్నారు. ఎవరు ఎన్ని ఇబ్బందులకు గురి చేసినా పార్టీలు మారకుండా పని చేసిన ఎంపీటీసీ, ఎంపిపి లను ఆయన అభినందించారు.

# అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పై కేసు నమోదు

### - అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కొరడా రులపిస్తాం

### - అక్రమ ఇసుకపై నిఘా పెంచిన అల్లంపూర్ పోలీసులు - అల్లంపూర్ ఎస్సై ఏ నాగరాజు



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** ఎవరైనా అక్రమంగా అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే అట్టి వారిపై కేసులు నమోదు చేస్తామని అల్లంపూర్ ఎస్సై ఏ నాగరాజు అన్నారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం రాత్రి ఎలాంటి అనుమతులు లేకుండా ఒక టాక్టర్ ఇమాంపురం గ్రామంలో ఇసుకను తుంగభద్ర నది నుండి అక్రమంగా వేసుకొని గ్రామంలో డంపు చేయడానికి రావడం జరిగిందని అట్టి ట్రాక్టర్ రాత్రి సమయంలో బస్తి నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది పట్టుకోవడం జరిగిందని తెలిపారు. మండలంలోని ఎవరైనా అనుమతులు లేకుండా అక్రమంగా తీసుకొని తరలించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. కర్నూలు జిల్లా పంచలింగాల గ్రామానికి చెందిన ఒక ఇసుక ట్రాక్టర్ ఎలాంటి అనుమతులు లేకుండా ఇమాంపురం గ్రామానికి తీసుకురావడంతో అట్టి ట్రాక్టర్లు పట్టుకొని అల్లంపూర్ పోలీస్ స్టేషన్ కు తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఏపీ 21 7 జెడ్ 6594 అనే ట్రాక్టర్ ఎలాంటి అనుమతులు లేకపోవడంతో అక్రమంగా ఇసుక ట్రాక్టర్ పై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ నాగరాజు తెలిపారు.

## సిపిఎం ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు వినతి




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కేంద్ర బిజెపి ప్రభుత్వం సింగరేణి బొగ్గు గనుల వేలం ఆపాలని, బొగ్గు గనులును నేరుగా సింగరేణికే కేటాయించాలని కోరుతూ శనివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఇబ్రహీం కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు ఏపీ మల్లయ్య మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాక్ ను కేంద్ర ప్రభుత్వం వేలం వేస్తుందని, సింగరేణి కంపెనీ కూడా ప్రైవేట్ సంస్థలతో వేలం పాటలో పోటీ పడాలని నిర్ణయించడం సరైంది కాదన్నారు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హైదరాబాద్ కేంద్రంగానే వేలం పాటలో పాల్గొని పోటీ పడడం అన్యాయమన్నారు, సింగరేణిలో 40వేల మంది పర్మనెంట్ కార్మికులు, మరో 29 వేల మంది కాంటాక్ట్ కార్మికులు ఉపాధి పొందుతున్నారన్నారు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు 49 వేలకోట్లు డివిడెంట్‌ల రూపంలో చెల్లిస్తుందన్నారు, బిఆర్ఎస్ ప్రభుత్వంలో బొగ్గు కొనుగోలుకు విద్యుత్‌బిల్లు బకాయిలు 29 వేలు అయినప్పటికీ, 35వేల కోట్ల టర్నోవర్ తో లాభాలు లో నడుస్తుందని పేర్కొన్నారు, ఏటా రెండు నుండి మూడు వేల కోట్ల రూపాయలు లాభాలు ఇస్తున్న సంస్థను ప్రైవేటుకు అప్పజెప్పడం అన్యాయమన్నారు, శ్రావన పల్లి బ్లాక్ తో పాటు ఇతర బొగ్గు బ్లాక్ ను ప్రైవేటుకు ఇవ్వరాదని, రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షలతో కలిసి కేంద్రం పై ఒత్తిడి తేవాలని కోరారు, ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి, ఆంజనేయులు, సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, నాయకులు యాదయ్య, లక్ష్మీ కుమార్, రైతు సంఘం సంఘం నాయకులు యాదయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు బంగారయ్య ఉన్నారు.

## రైతులకు పాల బిల్లులు చెల్లించాలని బిజెపి ఆధ్వర్యంలో నిరసన



**వెల్దండ :** రైతులకు పాల బిల్లులు చెల్లించాలని కోరుతూ బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని విజయ పాల డైరీ వద్ద. రైతులతో కలిసి నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా బిజెపి తాలూకా ఇంచార్జ్ శేఖర్ రెడ్డి. మాట్లాడుతూ. ప్రభుత్వం రెండు నెలలుగా పాల బిల్లులు. చెల్లించక పోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని. కనీస అవసరాలు తీర్చుకోలేని స్థితిలో పాడి రైతులు ఉన్నారని. కేవలం విజయ డైరీ ని మాత్రమే నమ్ముకుని ప్రైవేటు ప్రలోభాలకు లొంగకుండా విజయ డైరీ ని ప్రోత్సహిస్తూ పాలు పోస్తుంటే ప్రభుత్వం మాత్రం బిల్లులు ఇవ్వకుండా రైతులను ఇబ్బందులకు గురి చేయడం సిగ్గుచేటని ఆయన అన్నారు . ప్రభుత్వం వెంటనే స్పందించి సక్రమంగా పాల బిల్లులు. అందించే విధంగా చూడాలని లేని పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు. కురుమిద యాదగిరి. పిఎస్ సిఎస్ వైస్ చైర్మన్. రాజేందర్ రెడ్డి. బిజెపి నాయకులు. గెల్వయ్య. వెంకటేష్. నాగయ్య. రైతులు. నిరంజన్. సాయిలు. శ్రీశైలం. నరేష్. అంజన్ రెడ్డి. రామస్వామి. తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ సోషల్ వెల్ఫేర్ పాటశాలను సందర్శించిన మైనారిటీ నాయకులు



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** అచ్చంపేట పట్టణంలో ఉన్న మైనారిటీ సోషల్ వెల్ఫేర్ పాటశాలను కాంగ్రెస్ పార్టీకి చెందిన మైనారిటీ నాయకులు శనివారం సందర్శించడం జరిగింది పాటశాలలో నెలకొన్న చిన్న చిన్న సమస్యలను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ దృష్టికి తీసుకెళ్తామని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు ప్రిన్సిపాల్ షర్ఫుద్దీన్ కలిసి పాటశాలను పరిశీలించారు కార్యక్రమంలో ఐఎన్టీయూసీ తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ .యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఖాదర్. ఐయెన్‌టిసి పట్టణ అధ్యక్షులు గౌస్ బాష. వర్కింగ్ ప్రెసిడెంట్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోటు అచ్చంపేట కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఎస్ కే సాదిక్ తాలూకా ప్రధాన కార్యదర్శి సోహెల్. షరీఫ్ పాల్గొన్నారు.

## యువతి అదృశ్యం



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఇప్పటూర్ గ్రామానికి చెందిన యువతి కోడిగంటి శిరీష (21)గత నాలుగు రోజులుగా కనబడుటలేదు అని తండ్రి శాంతయ్య పోలీసులను ఆశ్రయించారు ఈ నెల 23వ తేది నుంచి ఇంట్లో నుండి వెళ్ళిపోయింది అని ఎక్కడ చూసినా బందువుల దగ్గరకు వెళ్ళి చూసినా ఆచూకీ లభించలేదు అని తన కూతురు ఆచూకీ కోసం స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఎస్సై విక్రమ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# రైతుల మేలు కోసమే సహకార సంఘాలు

### - డిసిఓఎం రఘునాథరావు - రైతు భరోసా మహాజనసభ విజయవంతం

### - సేద్యం చేసే రైతులకు రైతు భరోసా ఇవ్వాలి - పది ఎకరాల వరకు రైతు భరోసా ఇవ్వాలి



**తెలకపల్లి మేజర్‌న్యూస్:** తెలకపల్లి రైతుల అభివృద్ధి మేలుకోసమే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు నిరంతరం పనిచేస్తున్నాయని డిసిఓ రఘునాథరావు అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు సహకార సంఘం డిప్యూటీ రిజిస్టర్ మరియు జిల్లా సహకార సంఘం అధికారి సూచనలపై మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం( సింగిల్ విండో కార్యాలయ ప్రాంగణంలో) సింగిల్ విండో అధ్యక్షులు ధ్యాసాని భాస్కర్ రెడ్డి అధ్యక్షతన రైతు భరోసా పథకము రైతు భాగస్వామ్యంపై, రైతుల సూచనలు, సలహాలు తీసుకునేందుకు ప్రత్యేక మహాజనసభ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ సహకార సంఘాలు అందిస్తున్న సేవలను రైతులు వినియోగించుకోవాలని కోరారు ఈ సందర్భంగా రైతుల నుంచి సూచనలు సలహాలు తీసుకోగా సేద్యం చేసే రైతులకు మాత్రమే రైతు భరోసా ఇవ్వాలని, ప్రభుత్వం పది ఎకరాల వరకు రైతు భరోసా కల్పించాలని సమావేశంలో రైతులు తెలిపినట్లు వారు తెలిపారు రైతులు ఇచ్చిన సూచనలను ప్రభుత్వం, ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో సహకార సంఘం అసిస్టెంట్ రిజిస్టర్లు మధు రావు, కే ఇందిరమ్మ, ఎం ఏ ఓ సందీప్ కుమార్, సీఈఓ ధర్మ వీర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్యలు, సహకార సంఘం సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలను సందర్శించిన డిటిడిఓ కమలాకర్ రెడ్డి

### - పాఠశాలలో వసతుల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్న డిటిడిఓ





**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట పట్టణంలోని సాయినగర్ కాలనీలో గల ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలను శనివారం డిటిడిఓ కమలాకర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల స్నానపు గదులను, పాఠశాలలో నీటి వసతిని, వంటగది, స్టోర్ రూమ్ లను పరిశీలించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా డిటిడిఓ మాట్లాడుతూ విద్యార్థుల పట్ల శ్రద్ధతో ఉండాలని ప్రధానోపాధ్యాయుడికి ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు కావలసిన పుస్తకాలు నోటుబుక్కులను త్వరలో అందేలా చూస్తామన్నారు విద్యార్థుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని పాఠశాలలోని ఏఎన్ఎంకి సూచించారు. వర్షాకాలంలో డయేరియా, మలేరియా, వంటి వ్యాధులు ప్రభలే ప్రమాదం ఉందని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని డైనింగ్ హాల్‌లో, వసతి గృహంలో ఈగలు, దోమలు, లేకుండా జాగ్రత్త వహించాలని ప్రధానోపాధ్యాయుడు మల్లేష్ కు సూచించారు.

## బిఎల్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ పై పెట్టిన తప్పుడు కేసులను ఎత్తివేయాలి

### - బిఎల్ఎఫ్ నాయకులు వెలిమినేట్ శ్రీశైలం.ఎంఎం గౌడ్




**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ పై పెట్టిన తప్పుడు కేసులను వెంటనే ఎత్తివేయాలని బహుజన లెఫ్ట్ పార్టీ నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు వెలిమినేట్ శ్రీశైలం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎంఎం గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శనివారం అచ్చంపేట లోని పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ మా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ పై పెట్టిన తప్పుడు కేసుపై హైకోర్టును ఆశ్రయిస్తామని అవసరమైతే పరువు నష్టం కేసు వేయడానికి న్యాయ నిపుణులను సంప్రదిస్తామని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రభుత్వానికి లొంగేది లేదని న్యాయమే గెలుస్తుందని తెలిపారు. పూలే అంబేద్కర్ మార్క్సిజం ఒక నూతన ఆలోచన సైదాంతిక నిబద్ధతో నిత్యం ప్రజా సమస్యలపై ఉద్యమిస్తున్న సామాజిక విప్లవకవి రచయిత బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ అని తప్పుడు కేసుపై విచారణ జరిపి కేసు ఎత్తివేయాలని పోలీసు ఉన్నతాధికారులకు కోరారు కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా గౌరవాధ్యక్షుడు పంబలి బాలస్వామి. అనిల్ తదితరలు పాల్గొన్నారు.

## జీరో బిల్లు రానివారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలి

### - గ్రామ ప్రత్యేక అధికారి ఖాజా జియావద్దీన్



**కోయిలకొండ మేజర్ న్యూస్:** గృహజ్యోతి పథకంలో జీరో బిల్లు రాని వారు ఎంపీడీవో కార్యాలయంలో ఇంటికి సంబంధించిన విద్యుత్ బిల్లు తమ వెంట తీసుకువెళ్లి దరఖాస్తు చేసుకోవాలని గ్రామ ప్రత్యేకాధికారి ఖాజా జియావద్దీన్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో ఉన్న గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభ సమావే శంలో పలు అభివృద్ధి సమస్యల గురించి చర్చించు కోవడం జరిగింది. అదేవిధంగా గృహ జ్యోతి కోసం ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నా రశీ దు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్, ఇంటికి సంబంధించిన కరెంట్ బిల్లు ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటర్ లో సమర్పించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో, గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్, మాజీ సర్పంచ్ కృష్ణయ్య, మాజీ ఉప సర్పంచ్ ఖా జా నవాజ్, గ్రామస్తులు జగన్ గౌడ్, బండి నాగరాజు, ఆంజనేయులు, చంద్రమోహన్ గౌడ్, ఆనంద్, మనోజ్, శ్రీనివాసులు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE M.A.C.T CUM DIST. JUDGE AT MAHABUBNAGAR**
**O.P.No. 358 of 2021**

**Between:**
Pichakuntla Krishnaiah ...Petitioner
And
Kishan Nayak N & Others ...Respondents

To,
Sabavath Madul, S/o Sabavath Laxman, aged not known, but major, Occ: Owner of Toofan bearing No.AP-21-TX-3700, R/o. H.No.4-42, Govindapally thanda, Kakarlapad Village, Nawabpet mandal, Mahabubnagar District.
...Respondent No.2

**NOTICE**

Take notice of the fact that the above O.P. filed for compensation U/s. 166 M.V.Act, 1988 against you and tow others and it is posted on 12-07-2024 for your appearance, in case you have failed to appear before this Hon'ble court on 12-07-2024 at 10:30 AM in person or through advocate, the case will be decided as expate against you.

// By order of the court//

**K.PRABHU**
**Advocate**
**D.No.1-3-126/107, Manasa Rathna Aparments, Rajendranagar, Mahabubnagar.**
**Cell: 9492814819**

## బీసీ కాలనీలోని సమస్యలు పరిష్కరించాలి - సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యురాలు గీత



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీపురం రోడ్డులో ఉన్న బీసీ కాలనీ సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్‌కు శనివారం వినతి పత్రం అందించారు ఆమె మాట్లాడుతూ కాలనీ ఏర్పడి దాదాపు 20 సంవత్సరాలు గడుస్తున్న కనీస వసతులు లేవని ఆవేదన వ్యక్తం చేశారు కనీసం మంచినీళ్ల వీధిలైట్లు రోడ్లు లాంటివి లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు ప్రజలు రాత్రి సమయంలో బయటకు వెళితే ఎక్కడ ఏ పాము వచ్చి కరుస్తుందో తెలియని పరిస్థితి ఉందని క ప్రమాదాలకు ప్రజలకు గురవుతున్నారని అన్నారు అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అశోక్ నాయకులు రాఘవేంద్ర సురేష్ ఈశ్వరమ్మ భవాని శాంతమ్మ నాగయ్య పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన హెడ్మాస్టర్ వెంకట్ రెడ్డి సన్మానించిన ఉపాధ్యాయులు



**పెంట్లవెల్లి, మేజర్‌న్యూస్ :** కొల్లాపూర్ మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ సింగోటం ఎస్ఎస్సి హెడ్మాస్టర్ వెంకట్ రెడ్డి పదవి విరమణ సన్మాన సభలో నాగర్‌కర్నూల్ జిల్లా నల్లమల్ల బయో సైన్స్ ఫోరం కమిటీ వారు ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో టిఆర్టి గౌరవాధ్యక్షులు రామచంద్ర రావు జిహెచ్ఎం శోభారాణి కోడేరు కాంప్లెక్స్ చైర్మన్ అల్వాల్ అర్జున్ గౌడ్ సభ్యులు శ్రీనివాసులు, మునీశ్వర్, కృష్ణయ్య, సురేందర్ గౌడ్, చెన్నయ్య మొదలగువారు ఘనంగా సన్మానించారు.

## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన




**వంగూరు మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న బొగ్గు గనుల వేలం పాటను వెంటనే నిలిపి వేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింత ఆంజనేయులు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని బ్యాంకు చౌరస్తాలో సిపిఎం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న బొగ్గు గనుల వేలం పాటను వ్యతిరేకిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రంలోని బొగ్గు గనులను వేలం వేయడంతో ప్రభుత్వ సంపద ప్రైవేటు వ్యక్తుల చేతిలోకి వెళుందన్నారు. దీంతో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బండపల్లి శివరాములు బండపల్లి బాలస్వామి రామస్వామి శేఖర్ లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతుభరోసా పథకంపై రైతుల నుంచి అభిప్రాయ సేకరణ కార్యక్రమం



**నారాయణపేటటౌన్, మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం అమలు చేయుచున్న రైతు బంధు పథకములో మార్పులు చేర్పులు చేయుటకు గాను నారాయణపేట పిఎసిఎస్ పరిధిలోని గ్రామాలకు చెందిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సభ్యులుగా ఉన్న రైతులతో శనివారం రోజుల జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్ ఆధ్వర్యం లో రైతుల అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. రైతుల నుండి సూచనలు మరియు సలహాలను స్వీకరించారు. అలాగే జిల్లా లోని అన్ని మండల పిఎసిఎస్ ఆధ్వర్యం లో రైతు భరోసా పై రైతుల ద్వారా అభిప్రాయ సేకరణ కార్యక్రమం జూన్ 4 వరకు నిర్వహిస్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమం లో అసిస్టెంట్ రిజిస్టర్ రామ్ గోపాల్ గాలిముడి సింగిల్ విండోడైరెక్టర్లు సంకలపురం మల్లేష్, ఆరేపల్లి నరసింహులు, కోలుకుందే నర్సింహులు, మాజీ డైరెక్టర్ గోపాల్ యాదవ్, రైతులు, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## విద్యాపరంగా జిల్లాను ఉన్నత స్థాయికి తీసుకువెళ్దాం : జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లాను విద్యాపరంగా ఉన్నత స్థాయికి తీసుకు వెళ్దామని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గత కలెక్టర్ కోయ శ్రీ హర్ష పదో తరగతి పరీక్షా ఫలితాలలో జిల్లాను రాష్ట్ర స్థాయిలో 15 వ స్థానానికి తీసుకువచ్చారని, ఉమ్మడి జిల్లాలోనే నారాయణ పేట ను ప్రథమ స్థానంలో నిలిపారని చెప్పారు. ఈ సారి కూడా అదే ఒరవడిని కొనసాగిస్తూ రాష్ట్ర స్థాయిలో జిల్లా ర్యాంకును మరింత మెరుగు పరిచేందుకు కలిసి కట్టుగా కృషి చేయాలని ఆమె సూచించారు. గ్రామీణ భాగస్వామ్య సంస్థ ( వి.ఐ.పి) ఆధ్వర్యంలో బాలికల విద్యను ప్రోత్సహించే సంకల్పంతో ప్రభుత్వ పాఠశాలలలో తెలుగు మాధ్యమంలో పదో తరగతి పరీక్షల్లో మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన బాలికలకు ప్రోత్సాహక బహుమతుల ప్రధాన కార్యక్రమాన్ని జిల్లా కేంద్రం సమీపంలోని వృత్తి నైపుణ శిక్షణ కేంద్రంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. గత 40 సంవత్సరాలుగా వి ఐ పి సంస్థ మహబూబ్ నగర్ జిల్లాలో విద్యార్థులను ప్రోత్సహించడం గర్వ కారణమన్నారు. పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ చాటిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అవార్డుతో పాటు నగదు, మెరిట్ ధ్రువ పత్రాలు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. మన జిల్లాలో కలెక్టర్ హర్ష, డిఇఓ అబ్దుల్ ఘని, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయుల కృషి ఫలితంగా పదో తరగతి పరీక్షా ఫలితాల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచారని తెలిపారు. విద్యార్థులు 10 జీపీఏ లక్ష్యంగా పెట్టుకుంటే 9.8 సాధించారని, ఈ సారి ఖచ్చితంగా 10 జీపీఏ సాధించడానికి విద్యార్థులకు గత సంవత్సరం పెట్టినట్లు స్లీప్ టెస్టులు, నెలవారీ పరీక్షలు నిర్వహించి విద్యార్థుల ప్రతిభను మెరుగు పరుస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ సారి జిల్లా స్థాయి కాకుండా రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించాలని ఆమె విద్యార్థులకు సూచించారు. 9.8 జీపీఏ సాధించిన జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన విద్యార్థులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించి శుభాకంక్షలు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఆయా పాఠశాలల హెచ్. ఎం లు, అధ్యాపకులకు ఈ సందర్భంగా ఆమె ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలోని మండలాల వారీగా పదో తరగతిలో 9.5 నుంచి 9.8 జీపీఏ సాధించిన విద్యార్థులకు ఆ సంస్థ తరపున కలెక్టర్ ప్రశంసాపత్రంతో పాటు రూ.5 నగదు, 20 వేల బ్యాంక్ డిపాజిట్‌లు, జ్ఞాపికలను అందజేశారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులకు పసుపు, కుంకుమ తో కూడిన నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. విద్యార్థులు, వారి తల్లి దండ్రులకు మరోసారి కలెక్టర్ శుభాభినందనలు తెలిపారు. డీఈవో అబ్దుల్ ఘని మాట్లాడుతూ..సమిష్టి కృషితో పది ఫలితాల్లో మంచి ప్రతిభ కనబర్చామని, 9.8 జీపీఏ సాధించిన విద్యార్థులకు ఆయన అభినందనలు తెలిపారు. కాగా తాము 10 జీపిఏ సాధించేందుకు చాలా ప్రయత్నించామని, సాధించ లేక పోయామని కానీ ఇంటర్ లో ఉత్తమ ర్యాంకు సాధించి జిల్లాకు పేరు తీసుకువస్తామని చెప్పారు. పదో తరగతి పరీక్షల్లో తాము ఇంతటి జీపీఏ సాధించేలా తమ ప్రతిభ పెంచేలా చేసిన గత కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి, తమ తమ పాఠశాలల అధ్యాపక బృందానికి విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు. పలువురు హెచ్ ఎం లు కూడా తమ అభిప్రాయాలను పంచుకుని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ భాగస్వామ్య సంస్థ ( వి.ఐ.పి) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నాగేందర్ స్వామి, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ టీకేఎస్ శర్మ, జి సీ డీ ఓ పద్మ నలిని, డీపీఆర్ఓ ఎం. ఏ. రషీద్, ఆయా పాఠశాలల హెచ్ ఎం లు, కస్తూర్బా పాఠశాలల ఎస్.ఓ లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి : డిఎస్పీ ఎన్ లింగయ్య



**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** జిల్లా లో మైనర్ బాలలను ఎవరైనా బడిమానుపించి వెట్టిచాకిరి చేయిస్తే అది నేరంగా పరిగణించబడుతుందని అందుకు కారకులైన వారిపై కఠినంగా వ్యవహరించడం తోపాటు క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని డీఎస్పీ హెచ్చరించారు. జులై 01 నుండి 31 వరకు నిర్వహించే ఆపరేషన్ ముస్కాన్-10 నిర్వహణ గురించి శనివారం రోజు డీఎస్పీ లింగయ్య ఆధ్వరంలో వివిధ డిపార్ట్మెంటు అధికారులు, ఆపరేషన్ ముస్కాన్ నియమించిన పోలీస్ సిబ్బందితో జిల్లా పోలీస్ కార్యాలయంలోనీ కాన్ఫరెన్స్ హాల్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ ఎన్ లింగయ్య మాట్లాడుతూ..18 సంవత్సరాల లోపు బాలలు బాలకార్మికులుగా పని చేస్తు ఉన్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా స్టేట్ హోమ్ కు పంపించడం జరుగుతుందని, తల్లిదండ్రులు కూడా తాత్కాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని పిల్లలను తమ పనులకు ఉపయోగించకుండా వారి బంగారు భవిష్యత్ ను నాశనం చేయొద్దని తల్లిదండ్రులు తమ పిల్లలను బడి మాన్పించి పనులకు ఉపయోగిస్తే అట్టి వారి పై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుంది అన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాలలు బాలకార్మికులుగా ఉన్నట్లయితే అలాంటి వారిని గుర్తించి వివిధ డిపార్ట్మెంట్ అధికారులు అందరూ కలిసి సమిష్టిగా ఆపరేషన్ ముస్కన్-10 నిర్వహించి జిల్లాలో బాల కార్మికులు లేకుండా కట్టుదిట్టంగా విధులు నిర్వహించాలని వారికి సూచించారు. జిల్లాలో ఎవరైనా బాలకార్మికులను పనిలో పెట్టుకున్న, లేక వారితో బలవంతంగా పని చేయించిన, ఒంటరిగా బాధపడుతున్న బాలలను చూసినప్పుడు, ఆశ్రయం అవసరమైన బాలలను చూసినప్పుడు, తప్పిపోయిన వీధి బాలలను చూసినప్పుడు, 1098 లేదా డయల్-100, ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లేబర్ ఆఫీసర్ రాజ్ కుమార్, సిడబ్ల్యూసి రాధా, డిప్టీ డిఎంహెచ్ఓ డాక్టర్ శైలజ, ఆపరేషన్ స్మైల్ టీం ఎస్సై శేఖర్ గౌడ్, డిసిఆర్బి ఎస్ఐ సునీత, సఖి సెంటర్ తదితరులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ చార్జీల పెంపు పై ప్రభుత్వం పునరాలోచించాలి : బిఆర్ఎస్ నాయకుడు నర్సిములు నాయుడు



**మక్తల్ మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం భూముల రిజిస్ట్రేషన్ చార్జీల పెంపుపై పునరాలోచించాలని బిఆర్ఎస్ నాయకుడు నర్సిములు నాయుడు అన్నారు. నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచితే సామాన్య ప్రజలకు ఇబ్బందిగా మారే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రిజిస్ట్రేషన్ చార్జీల పెంపుతో రియల్ ఎస్టేట్ రంగం కుదేలు అవుతుందని అన్నారు. మార్కెట్ విలువలు పెరగడం వల్ల సామాన్య ప్రజలకు బిల్డింగ్ పర్మిషన్ తో పాటు ఎల్ ఆర్ ఎస్ కు విపరీతంగా డబ్బులు ఖర్చు అయ్యే అవకాశం ఉందన్నారు. మార్కెట్ రేట్లు పెంచడంతో సామాన్య ప్రజలు కనీసం ఇంటిని నిర్మించుకునే పరిస్థితిలో ఉండలేరని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న చార్జీలని అమలు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఎల్ అర్ ఎస్ కోసం ఆన్లైన్లో పది వేయిల రూపాయలు చెల్లించిన వారికి మున్సిపాలిటీ అధికారులు ఆప్షన్ తీసుకోవట్లేదు అని అన్నారు.ఎల్ఆర్ఎస్ పెండింగ్ లేకుండా రెగ్యులర్ చేసేటట్టు ప్రభుత్వం అమలు చేయాలి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎల్ఆర్ఎస్ కొరకు వెయ్యి రూపాయలు కట్టినవే అమలు చేస్తున్నారు పదవేల రూపాయలు కట్టినవి అమలు చేయట్లేదని అన్నారు. శిథిలావస్థలో ఉన్నాయి వాటన్నిటిని కూడా పరిశీలించి కొత్త భవనాలు స్థలాలు కేటాయించి నిధులు మంజూరు చేసి సబ్ రిజిస్టర్ కార్యాలయలు ఏర్పాటు చేసి సిబ్బంది కొరత లేకుండా ప్రభుత్వం చూడాలి నర్సిములు నాయుడు అన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలోమున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్ వనిత కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మల్లేష్ తెలిపారు 2022వ సంవత్సరంలో పెంచిన ఏరియాస్ 7000 రూపాయలు ఒక్కొక్కరికి ఇవ్వాలని చాలాసార్లు గతంలో ఉన్న మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రాలు ఆందోళన కార్యక్రమాలు చేసినా నేటికీ పరిష్కారం కాలేదని అదేవిధంగా 2024 ఏప్రిల్ నెల జీతము మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యం వలన ఒక్కొక్కరికి 3500 నుండి 4000 రూపాయల వరకు జీతాలు రావాల్సి ఉన్న పరిష్కారం చేయలేదు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయి ఎమ్మెల్యే కమిషనర్ తోనే మాట్లాడిన మా డబ్బులు అకౌంట్లో జమ చేయలేదు కమిషనర్ నీ అడిగితే మేము చెయ్యము అని చెప్తున్నారు వెంటనే ఆ డబ్బులు రికవరీ చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా మున్సిపాలిటీలో గత 15 సంవత్సరాల నుండి పనిచేసిన నడింపల్లి వెంకటయ్యను కొంతమంది వర్కర్స్ ను అక్రమంగా తొలగించడం జరిగింది వెంటనే వారిని తీసుకోవాలని డిమాండ్ చేశారు గత 30 సంవత్సరాల నుండి మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులను అక్రమంగా తొలగించడం అన్యాయమని వెంటనే వారిని తీసుకోవాలని డిమాండ్ చేశారు పని చేసే కార్మికులకు సేఫ్టీ పరికరాలు లేకుండా సబ్బులు నూనెలు బూట్లు రెండు జతలు ఇవ్వాలని నిబంధనలు ఉన్న అమలు చేయడం లేదని అన్నారు పూర్తిగా పనిచేసిన కార్మికులకు డబ్బులు కూడా కట్ చేసి అకౌంట్లో జమ చేస్తున్నారు ఇది అన్యాయమని సిఐటియుగా హెచ్చరిస్తుంది సమస్యలను పరిష్కారం చేయకుంటే కార్మికులందరూ విధులు బహిష్కరించి సమ్మె చేస్తామని హెచ్చరించారు కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు లక్ష్మణ్ వెంకటయ్య భాస్కర్ పాండు మహిళలు కృష్ణమ్మ శాంతమ్మ జ్యోతి ఎల్లమ్మ మహిళా కార్మికులు పాల్గొన్నారు.

## రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలి



**వెల్దండ మేజర్‌న్యూస్:** ప్రతి రైతు తమ భూములలో భూసార పరీక్షలు చేయించి భూములలో అధిక దిగుబడినిచ్చే పంటలు సాగు చేయాలని పెద్దాపూర్ గ్రామ వ్యవసాయ విస్తీర్ణ అధికారి గణేష్ అన్నారు. శనివారం మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో రైతుల పొలాలలో భూసార పరీక్షల నిమిత్తం మట్టి నమూనాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వారి పంట పొలాలలో మట్టి పరీక్షలు చేయించుకొని భూమిలోని ఉన్న స్థూల పోషకాలు, సూక్ష్మ పోషకాలు ఉదజని సూచి పీహెచ్ స్థాయి తెలుసుకోవాలన్నారు. పంటలకు కావలసిన ఫెర్టిలైజర్స్. మొక్కకు కావలసిన పోషకాలు ఏ మోతాదులో అందివ్వాలి అనేది నిర్ణయించవచ్చున్నారు. రైతుల యొక్క పంట పొలాలలో పరీక్షలు జరుపుటకు మహబూబ్నగర్ ఎస్‌టిల్ వారి ఆధ్వర్యంలో మట్టి పరీక్షలు చేయించుకోవాలి ఆయన తెపరు. మట్టి పరీక్షలు చేయించుకోవాలానే రైతులు వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని కోరారు.

## సైబర్ నేరాలపై కేజీబీవీ విద్యార్థులకు అవగాహన : బిఎస్సై రాజశేఖర్



**చారకొండ మేజర్ న్యూస్:** సైబర్ నేరాలపై కేజీబీవీ విద్యార్థులకు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ రాజశేఖర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కేజీబీవీ లో ఎస్ ఓ మంజులతో కలిసి కమ్యూనిటీ పోలింగ్ లో భాగంగా విద్యార్థులకు ఎస్సై రాజశేఖర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి ఆధార్ నెంబర్ బ్యాంక్ అకౌంట్ ఓటిపి తదితర వ్యక్తిగత వివరాలు అడిగితే చెప్పవద్దని అన్నారు. యాప్ ద్వారా రుణాలు ఇప్పిస్తామని ఎవరైనా వివరాలు అడిగితే నమ్మదని అన్నారు. రోడ్డుపై వెళ్తుంటే ఎవరైనా ఆకతాయిలు వేధిస్తే వెంటనే 1930 సైబర్ క్రైమ్ నెంబర్‌కు డయల్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీశైలం, సైబర్ క్రైమ్ అంజి నాయక్, పోలీస్ కానిస్టేబుల్ అరుణాచలం,జంగయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో శనేశ్వర స్వామికి పూజలు



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నందివడ్డేమాన్ గ్రామంలో జేష్ఠమాసం అష్టమి శనివారం నాడు శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా తిల అభిషేకాలు పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధానఅర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ ఈ జేష్ఠ మాసంలో శనివారం నాడు అష్టమి నవమి తిథులు ఉండడంతో భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నాను.ఈ మాసంలో శనేశ్వర స్వామికి,పరమ శివునికి పూజలు చేయడం విశేషపుణ్య ఫలితం అన్నారు.భక్తుల శనిగ్రహ జన్మరిత్యా గోచార రీత్యా ఉన్న గ్రహదోష పరిహారానికి,శాంతి కొరకు శనేశ్వర స్వామినీ నువ్వులనూనె, జిల్లేడుపూలు,జమ్మి,జిల్లేడు ఆకులతో ఈరోజు స్వామి వారిని పూజించారని అన్నారు.అనంతరం బ్రహ్మ సూత్రం గల పరమశివునికి ఈరోజు భక్తులచే రుద్రాభిషేక పూజలు,అర్చనలు ప్రత్యేకంగానిర్వహించినట్లు ఆయనతెలిపారు.గణపతి,నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోఆలయ చైర్మన్ వి.గోపాలరావు, ఆలయ కమిటీసభ్యులు, వీరశేకర్, ప్రభాకర్, పుల్లయ్య,ఆలయ ఆర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్,జయంత్, ప్రణవనాథ్,విశ్వరాధ్య సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు,మహిళలు, అధిక సంఖ్యలోపాల్గొన్నారు.

## కాంప్లెక్స్ హెచ్ఎం భగవాన్ రెడ్డికి సన్మానం చేస్తున్న ఉపాధ్యాయులు



**చారకొండ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల జీహెచ్ఎం కాంప్లెక్స్ హెచ్ఎంగా ఇటివల బాధ్యతలు చేపట్టిన భగవాన్ రెడ్డికి శనివారం మండలంలోని జూపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయుల, పాఠశాల సమాచారంపై మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీఎస్ హెచ్ఎం అంజయ్య, ఉపాధ్యాయులు రాజేందర్రెడ్డి, మల్లికార్జున్, శంకర్, రాములు, మాధవి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**లింగాల (బల్మూర్), మేజర్ న్యూస్:** వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి రైతులను రాజులను చేయడమే సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. బల్మూరు మండల పరిధిలోని అంబగిరిలో గ్రామపంచాయతీ కార్యాలయ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కొండనాగుల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో నిర్వహించిన మహాజన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో ప్రజలకు జవాబు దారిగా ఉంటూ పారదర్శకంగా సుపరిపాలన అందిస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో తీసుకెళుతున్నదని అన్నారు. పేదరిక నిర్మూలిస్తూ సబ్బండ వర్గాల అభివృద్ధి లక్ష్యంగా ప్రణాళిక బద్ధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తున్నదని అన్నారు. రైతు రుణమాఫీ పకడ్బందీగా అమలు చేయడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం క్షేత్రస్థాయిలో రైతులతో సమావేశాలు నిర్వహించి వారి మనోభావాలను పరిగణలోకి తీసుకొని మార్గదర్శకాలను రూపొందిస్తు, త్వరితగతిన అమలుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. 16 ఏళ్ల కిందట యుపిఏ ప్రభుత్వం 3.73 కోట్ల మంది రైతులకు 72 వేల కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేసిందని గుర్తు చేశారు. రైతులకు వాన కాలంలో ఎరువులు విత్తనాలను సకాలంలో పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కింది అన్నారు. పేదలకు అండగా ఉంటూ ప్రతి గడపకు సంక్షేమ పథకాల ఫలాలు ఏదో ఒక రూపంలో అందే విధంగా ప్రభుత్వం పనిచేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాలను తరలించొద్దు : సిపిఎం పార్టీ నాయకులు



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** ఇంటర్మీడియట్ వసతి గృహాలను అలంపూర్ నుండి ఐజ మండలానికి తరలించోద్దని సిపిఎం పార్టీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ జిల్లా నాయకులు జి రాజు, మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ప్రభుత్వ బాలికల వసతి గృహం 2008 వ సంవత్సరంలో, బాలుర వసతి గృహం 2009 వ సంవత్సరంలో ప్రారంభించడం జరిగిందనీ నేడు అలంపూర్ నుండి ఐజకు తరలించుకు పోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు.దీని వలన ఇక్కడి ప్రాంత విద్యార్థి, విద్యార్థినులు చదువుకు దూరమవుతారని,దీని వలన యువకులు అనేక రకాల వ్యసనాలకు గురవుతారని, విద్యార్థినులు చదువుకు దూరమవుతారని, కూలీ పనులకు పోవాల్సి వస్తుందని,దీన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులు వెంటనే వసతి గృహాలను తెరవాలని కొత్త విద్యార్థి, విద్యార్థినులను అడ్మిషన్ చేసుకోవాలని వార్డెన్ అధికారులను డిమాండ్ చేశారు.అంతకు ముందు కాలేజి నుండి విద్యార్థి విద్యార్థినులను కాలేజి నుండి స్థానిక తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా తీసుకొని వెళ్లి కార్యాలయం ముందు నినాదాలు చేస్తూ వారు మాట్లాడారు. వసతి గృహాలను తరలిస్తే మండలంలోని గ్రామాల విద్యార్థులు అలంపూర్ జూనియర్ కాలేజీకి రావడానికి ఇబ్బంది పడతారని, ముఖ్యంగా వసతి గృహాలలో చదివే విద్యార్థి, విద్యార్థినులు బడుగు బలహీనవర్గాలకు చెందిన వారని వారు అన్నారు. గతంలో అలంపూర్ మండల కేంద్రానికి వచ్చిన డిగ్రీ కళాశాల ను కూడా ఇక్కడి నుండి తరలించుకు పోయారని,అప్పట్లో ఇక్కడి ప్రజా ప్రతినిధులు కాలేజి విషయంలో చోద్యం చూశారని వున్న వాటిని కాపాడుకోవాలనే ఆలోచన వారికి లేదని ఇప్పుడు కూడా అదే జరుగుతోందని ఆయా సమస్యల నుంచి బయటపడాలంటే విద్యార్థులు వారి హక్కుల కొరకు పోరాటం చేయాలని సిపిఎం నాయకులు వారికి సూచించారు.నియోజక వర్గంలో పార్టీ నాయకులు వసతి గృహాలు ఇక్కడే వుంటాయని నాయకులు పోతాయని దోబూచుపడుతున్నారని, స్థానిక బిజెపి నాయకులు వసతి గృహాలు ఇక్కడే వుండాలని అని అంటే వారి జిల్లా నాయకులు రామచంద్ర రెడ్డి తరలించాలని అంటారు. వసతి గృహాలను ఇక్కడి నుండి తరలిస్తే రాబోయే కాలంలోప్రభుత్వ జూనియర్ కాలేజి బంధు చేసివిద్యార్థులతో పోరాటాలు చేయాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సిపిఎం మండల కార్యదర్శి బి నరసింహ,నాయకులు కె.అయ్యప్ప,సిద్దయ్య, ఆశన్న ,దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

## మహాదేవునిపేట్ వాసి హైకోర్టు న్యాయవాదికి డాక్టరేటు



**బిజినేపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మహాదేవుని పెట్ గ్రామని కి చెందిన హైకోర్టు న్యాయవాది అమరేందర్ రెడ్డికి డాక్టరేట్ ను ప్రధానం చేశారు. శుక్రవారం సాయంత్రం భోపాల్‌లోని మానససరోవర్ గ్లోబల్ యూనివర్సిటీలో స్నాతకోత్సవ వేడుకను నిర్వహించారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్, ఉన్నత విద్యాశాఖ మంత్రి ఇంద్రసింగ్ పర్మార్, హుజూర్ భోపాల్ శాసనసభ సభ్యుడు ఇంద్రాసింగ్ పర్మార్, ఆరోగ్య భారతి జాతీయ ఆర్గనైజింగ్ సెక్రటరీ రామేశ్వర శర్మ, యూనివర్సిటీ ఛాన్సలర్ తివారీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అమరేందర్ రెడ్డి తన థీసిస్ లో కృత్రిమ మేధస్సులో చట్టపరమైన మరియు నైతికపరమైన చిక్కులు, కంప్యూటర్ సైన్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి ప్రత్యేక సూచన. అతను చట్టానికి వ్యతిరేకంగా కృత్రిమ మేధస్సుపై మొదటి సిహెచ్డిగా ప్రత్యేక మెడల్‌తో సత్కరించారు. డా.అమరేందర్ మాట్లాడుతూ రాబోతున్న రాపిడ్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో అనేక చట్టపరమైన, నైతిక మరియు మానవ హక్కుల చిక్కులు ఎదురవుతున్నాయన్నారు. అంతేకాకుండా, ఇటీవలి సార్వత్రిక ఎన్నికల్లో, భారత హోం మంత్రి అమిత్ షా వీడియోను లోపభూయిష్ట వీడియో ఉపయోగించి మార్చారని, ప్రముఖ క్రికెట ర్ సచిన్ టెండూల్కర్ కుమార్తె, సీనియర్ నటి రష్మిక మందన్న, మొదలైన డీప్ ఫేక్ వీడియోలు వైరల్ అయ్యిన విషయం తెలిసినదే అంటే కాకుండా ఇప్పటికే 86 కోట్ల భారతీయుల సమాచారం ఇతర దేశాల వారిచే దొంగిలించబడ్డది. ఇది కాకుండా, ప్రపంచవ్యాప్తంగా, కృత్రిమ మేధస్సుపై అనేక ఇతర ఆరోపణలు ఉన్నాయి, ఇక్కడ మానవ గోప్యత, భద్రత, పారదర్శకత, జవాబుదారీతనం, నిరుద్యోగం మొదలైన వాటికి పెద్ద ముప్పు ఉంది, ఈ సమస్యలన్నింటినీ అధిగమించడానికి, అతను తన థీసిస్ లో, ఏకీకృత అంతర్జాతీయ సాంకేతిక చట్టాలు ఏర్పాటు చేయటం ఒక్కటే మార్గమని పేర్కొన్నారు. 2023 డిసెంబర్‌లో న్యూఢిల్లీలో జరిగిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై అంతర్జాతీయ సదస్సులో భారత ప్రధాని మోదీ కూడా ఇదే విషయాన్ని ప్రకటించారని గుర్తు చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు భవిష్యత్తులో తలెత్తే సమస్యలను అధిగమించడానికి పరిశోధనను కొనసాగిస్తానని, ఈ డాక్టరేట్ తన తల్లిదండ్రులు శ్రీమతి లక్ష్మి, కీ శే శ్రీ విష్ణువర్ధన్ రెడ్డి గార్లకు అంకితం చేస్తున్నాని తెలిపారు.

## దివ్యాంగుల పట్ల చిన్నచూపు తగదు : జిల్లా కార్యదర్శి డి. ఇందిరా



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, మహబూబ్ నగర్ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్, జిల్లా జడ్జి ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, మహబూబ్‌నగర్ ఇంచార్జి జిల్లా కార్యదర్శి డి.ఇందిరా శనివారం పట్టణం లోని టీచర్స్ కాలనీలో "బ్రహ్మ మానసిక దివ్యంగుల ప్రత్యేక పాఠశాల" లో న్యాయ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈసదస్సులో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి డి.ఇందిర మాట్లాడుతూ దివ్యంగుల గౌరవాన్ని కాపాడుటకు కొరకు వారికి సంబందించిన చట్టాలు హక్కులు ఉన్నాయని, వాటి గురించి కూడా తెలిపారు. సమాజంలో దివ్యంగుల పట్ల చిన్న చూపు వద్దు అని వారికి చేయుతను ఇస్తే అన్ని రంగాలలో వారు కూడా ప్రయోజకులుగా ఉంటారని అన్నారు. అమ్మాయిలు కుట్టు, అల్లికలు, బ్యాగ్స్, ఇతర స్కిల్ డేవెలప్మెంట్ ఆక్టివిటీస్ లో మంచి నైపుణ్యన్నీ కలిగి ఉన్నారని వారిని ఈ విధంగా తీర్చిదిద్దిన టీచర్స్ ని ప్రత్యేకంగా అభినందించారు. దివ్యంగుల కు ముఖ్యంగా మానసిక,చెవిటి, మూగ, అంధత్వం ఉన్న దివ్యంగులకు వారి వారి పనులను వారే చేసుకునే విధంగా కృషి చేయాలని అన్నారు. వారి హక్కులకు గాని, గౌరవానికి గాని ఎలాంటి సమస్యలు ఉన్నా వారి హక్కుల ద్వారా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కు దృష్టికి తిసుకువచ్చి నట్లయితే మీకు తగిన విధంగా ఉచిత న్యాయ సహాయ సహకారాలు అందిస్తామని దివ్యంగుల తల్లిదండ్రులకు, టీచర్స్‌కు తెలియచేసినారు. లీగల్ గార్డియన్ షిప్ ద్వారా వారికి అన్ని ప్రభుత్వ పథకాలు పొందే విధంగా కృషి చేయాలని అన్నారు. చైల్డ్ మ్యారేజ్ ఆక్ట్ గురించి, చైల్డ్ రైట్స్ గురించి, లీగల్ సర్వీసెస్ ఆక్ట్ గురించి మాట్లాడినారు ఇతర చట్టాలపై కూడా అవగాహన కల్పించినారు వారికి తగిన సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ అవగాహనా సదస్సులో బ్రహ్మ మానాసికి దివ్యంగుల పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత, వ్యవస్థాపకులు జి.చంద్రశేఖర్, పేరెంట్స్ అసోసియేషన్ సెక్రటరీ శ్రీమతి అంజనీశ్వరి, ఎఫ్ఆర్ఓ నాగరాజు, పాఠశాల బృందం, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. న్యాయ సేవసదన్‌లో డిఎల్ఎస్ఎ ప్యానల్ అడ్వకేట్స్ వారికి మీటింగ్ ను నిర్వహించినారు. ఇంచార్జి జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ ప్యానల్ అడ్వాకేట్స్ వారి పని తీరు గురించి, లీగల్ ఎయిడ్ కేసుల వివరాలను గురించి అడిగి తెలుసుకున్నారు. వారికి వచ్చిన సందేహాలకు తగిన సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది.

## పిఎస్‌హెచ్‌ఎంకు ఘనంగా సన్మానం



**మాగనూరు మేజర్‌న్యూస్:** ప్రాథమిక పాఠశాలకు పిఎస్ హెచ్ఎం గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన రాజీరెడ్డి కి పాఠశాల ఉపాధ్యాయులు స్వప్న విశాలాక్షి శశిరేఖ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇన్చార్జి బాధ్యతలు చేపడుతున్న స్వప్న మాట్లా డుతూ ఉపాధ్యాయుల బదిలీలలో భాగంగా మక్తల్ మండలం సంగం బండ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న రాజిరెడ్డి ఉపాధ్యాయుల పదోన్నతుల్లో భాగంగా మాగనూరు ప్రాథమిక పాఠశాల పిఎస్ హెచ్ఎం పదోన్నతులతో రావడం జరిగింది అని ఇన్చార్జి హెచ్ఎం గా పనిచేస్తున్న స్వప్న శనివారం పూర్తి బాధ్యతలు నూతనంగా బాధ్యతలు చేపట్టిన రాజిరెడ్డికి అప్పగించినట్లు తెలిపారు. పాఠశాల పిఎస్ హెచ్ఎం గా పదోన్నతులు వచ్చిన రాజిరెడ్డికి పాఠశాల ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా సన్మానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వప్న విశాలాక్షి శశిరేఖ దీప పాల్గొన్నారు.

## పరిసరాలను శుభ్రంగాఉంచుకుందాం



**పెంట్లవెల్లి మేజర్‌న్యూస్:** కొల్లాపూర్ మండలం లోని జిల్లా పరిషత్ గాంధీ మెమోరియల్ హైస్కూల్ యందు మున్సిపల్ సిబ్బంది పాఠ శాల ఆవరణ మరుగుదొడ్లు పరిసరాలను శుభ్రపరిచారు వాష్ రూమ్‌లో యందు బ్లీచింగ్ పౌడర్ తో శుభ్రం చేయించారు కార్యక్రమానికిసహకరించిన మున్సిపల్ చైర్మన్ రమ్య నాగరాజులకు కౌన్సిలర్లు రాములు యాదవ్, నయుం, లక్ష్మీ వేణుగోపాల్ కౌన్సిలర్‌లకు పాఠశాల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జిహెచ్ఎం శోభారాణి ఉపాధ్యాయ బృందం మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ధర్మన్నకుంట చెరువులో మట్టి తొలగించకపోతే ఆమరణ నిరాహార దీక్ష

### - సిపిఐ నారాయణపేట జిల్లా కార్యవర్గ సభ్యులు పి వెంకటేష్



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో ప్రభుత్వ ధర్మానకుంట చెరువులో కొందరు నాయకులు చెరువును మొరం మట్టితో పూడిసివేయడం జరిగిందన్నారు. అట్టి మట్టి మొరంను వారం రోజుల్లోపు తొలగించ లేకపోతే సిపిఐ ఆధ్వర్యంలో ఆమరణ నిరాహార దీక్ష కార్యక్రమాన్ని చేపడతామని సిపిఐ నారాయణపేట జిల్లా కార్యవర్గ సభ్యులు పి వెంకటేష్ హెచ్చరించారు. గతంలో అధికారంలో ఉన్న నాయకులు కొందరు ధర్మన్న కుట్టచెరువును కబ్జాల గురి చేయడం జరిగిందన్నారు. లోగుట్టుగా వెంచర్లేసేందుకు కుట్రలు చేస్తున్నారన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో నీటి నిల్వ కోసం మొరం మట్టిని తొలగించాలన్నారు. ధర్మన్న కుంట చెరువులో మొరం మట్టిని తొలగించాలని పలుసార్లు జిల్లా ఇరిగేషన్ అధికారులదృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోలేదన్నారు. ఇట్టి విషయంలో పలుసార్లు మండల తాసిల్దార్ కు వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. ఇట్టి విషయంలో చెరువులో మొరం వేసిన వారిపై నోటీసులు జారీ చేసి వారం రోజుల్లోపు మొరం మట్టిని తొలగించకపోతే రైతుల ఆధ్వర్యంలో ఆమరణ నిరాహారాణ దీక్ష కార్యక్రమాలను చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు ఆంజనేయులు రాజు తదితరులు పాల్గొన్నారు.

## రుచికరమైన వంట చేయాలి : ఎంఈఓ లక్ష్మణ్ నాయక్



**వీపనగండ్ల. మేజర్ న్యూస్ :** వంట ఏజెన్సీ మహిళలు మధ్యాహ్న భోజనాన్ని రుచికరంగా వండి విద్యార్థిని విద్యార్థులకు అందించాలని ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ సూచించారు. శనివారం వీపనగండ్ల లోని ఎంఆర్సి పిఎస్ పాఠశాలను ఎంఈఓ సందర్శించారు. వంటగది పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోని వంట పాత్రలను శుభ్ర పరచి వంట వండాలని ఆయన సూచించారు. అనంతరం 4. 5తరగతుల గణిత. ఆంగ్లం. తెలుగు సమర్థ్యలను పరిశీలించారు. ఎక్కువగా విద్యార్థులకు హోం వర్క్ ఇవ్వాలని ఉపాధ్యాయులకు సూచించారు. పరిశీలన సమయంలో ఇంచార్జ్ ఎచ్ఎం కృష్ణయ్య. ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు రాజాస్వప్న. రాధిక. శేఖర్. సిఆర్పీ వెంకటేష్ ఉన్నారు.

## ప్రజలపై రిజిస్ట్రేషన్ చార్జీలు అదనపు భారం - డాక్యుమెంట్ రైటర్స్, రియల్ ఎస్టేట్ సంఘం సభ్యులు



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ఆగస్టు ఒకటో తారీకు నుంచి రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచుతూ, ప్రజలపై రిజిస్ట్రేషన్ చార్జీలు అదనపు భారం వేయవద్దు అని వనపర్తి డాక్యుమెంట్ రైటర్స్, రియల్ ఎస్టేట్ సంఘం సభ్యులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ ను ప్రవేశ పెట్టడం ద్వారా రియల్ ఎస్టేట్ రంగం తెలంగాణ రాష్ట్రంలో పూర్తిగా దెబ్బతిన్నదని, గత ప్రభుత్వ హయాంలో కూడా రిజిస్ట్రేషన్ చార్జీలు బాగా పెంచడం జరిగిందని, రియల్ ఎస్టేట్ రంగం పూర్తిగా దెబ్బతిని ప్లాట్లు అమ్ముడు పోలేని పరిస్థితి ఈరోజు మార్కెట్లో ఏర్పడిందని, ఇటువంటి పరిస్థితులలో ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచడం ద్వారా ప్రజలపై అదనపు భారం మోపి నడ్డి విరుస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకొస్తే ఎల్ఆర్ఎస్ ఎత్తివేస్తామని చెప్పిన నాయకులు అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఎల్ఆర్ఎస్ పై దృష్టి సారించడం లేదని వారు మండిపడ్డారు. కూలి పని చేసే ప్రజలు చిన్న ప్లాట్లను తీసుకొని వాటిని వివాహాలకు శుభకార్యాలకు విద్యా ఖర్చులకు ఉపయోగపడతాయని భావించిన ఎల్ఆర్ఎస్ వలన ప్లాట్లు విక్రయానికి నోచుకోక వారు చాలా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితులలో తెలంగాణ రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం పూర్తిగా దెబ్బతిన్నదని, కేవలం హైదరాబాద్ లాంటి నగరంలో ఉన్న రియల్ ఎస్టేట్ ను చూసి తెలంగాణ రాష్ట్రం మొత్తంలో రియల్ ఎస్టేట్ రంగం పుంజుకున్నదని అనుకోవడం చాలా తప్పు అని అన్నారు. రాష్ట్రంలో గల జిల్లా కేంద్రాలు అలాగే మండల కేంద్రాలు గ్రామీణ ప్రాంతాల్లో పూర్తిగా రియల్ ఎస్టేట్ రంగం పరిస్థితి క్షీణించిపోయిందన్నారు. రియల్ ఎస్టేట్ పై ఆధారపడి రియాల్టర్లు , రియల్ ఎస్టేట్ బ్రోకర్లు, డాక్యుమెంట్ రైటర్లు వారి జీవనోపాధిని పూర్తిగా కోల్పోతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచడం ద్వారా పూర్తిగా ప్లాట్లను కొనలేని పరిస్థితి ఏర్పడుతుందని, ప్రజలపై అదనబారం వేయకుండా ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ పత్రికా సమావేశంలో తెలంగాణ రాష్ట్ర దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ జహంగీర్, వనపర్తి రియల్ ఎస్టేట్ సంఘం తరపున వారి ప్రతినిధి బొడ్డుపల్లి సతీష్ కుమార్, దస్తావేజు లేఖరుల సంఘం నాయకులు బండారు కుమారస్వామి, ఆదిల్, కృష్ణ గౌడ్, శివ ,జయరాం ,రియల్ ఎస్టేట్ సంఘం నాయకులు లక్కాకుల రాము ,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ అంతయ్య ఆశయాలను సాధిస్తాం : సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్. దేశ నాయక్.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట మండల పరిధిలోని సింగారం గ్రామంలో సిపిఎం పార్టీ అచ్చంపేట మండల కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ సాటు అంతయ్య 32వ వర్ధంతి సందర్భంగా శనివారం గ్రామంలో ర్యాలీ నిర్వహించి అంతయ్య అమర్ రహే అంతయ్యకు జోహార్లు అర్పిస్తూ స్తూపం వరకు ర్యాలీగా వెళ్లి అంతయ్య స్తూపం వద్ద బహిరంగ సభ నిర్వహించారు. ముందుగా అంతయ్య చిత్రపటానికి అంతయ్య తల్లి ఎల్లమ్మ, అంతయ్య కుమారుడు విజయ్ పూలతో నివాళులు అర్పించారు. గ్రామస్తులందరూ పూలతో నివాళులు అర్పించారు. అంతా 32 వ వర్ధంతి సందర్భంగా కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్ మల్లేష్, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్ దేశ నాయక్ లు మాట్లాడుతూ కామ్రేడ్ సాటు అంతయ్య ఆశయాలను ముందుకు తీసుకపోవడానికి సింగారం గ్రామంలో ప్రతి ఒక్కరూ కంకణ బదులు కావాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని అన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు, ఇళ్ల స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు ఇస్తామని వాగ్దానం చేశారని, అవి నెరవేర్చాలని అన్నారు. ఈ హామీలన్నీ నెరవేర్చకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అంతయ్య కుమారుడు విజయ్ కుమార్, తల్లి ఎల్లమ్మ ,సిపిఎం పార్టీ సింగారం శాఖ కార్యదర్శి బక్కయ్య, సీనియర్ నాయకులు చిన్న అంజనేయలు, బొల్లు చిన్నయ్య, నీలం అంతయ్య, నీలం వెంకటయ్య ,మాజీ సర్పంచ్ బాల్ లింగయ్య, చంద్రు నాయక్ ,మహిళలు బుచ్చమ్మ, పార్వతమ్మ, కృష్ణమ్మ, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధ%శీ% సైదులు, రాయచేడ్ గ్రామ సిపిఎం నాయకులు వెంకటయ్య, లింగమయ్య, బొమ్మనపల్లి సిపిఎం నాయకులు వీరయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## ఘనంగా గాయకుడు సాయిచంద్ వర్ధంతి వేడుకలు - నివాళులర్పించిన బీఆర్ఎస్ నాయకులు



**వనపర్తిటౌన్, మేజర్ న్యూస్:** బి.ఆర్.ఎస్ పార్టీ తరపున ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిన సమయములో తన ఆట పాటలతో యువతను చైతన్యం చేస్తూ తెలంగాణ రాష్ట్ర అవిర్భావం వల్లనే మన భవిష్యత్తు బాగుంటుందని నమ్మి ఉద్యమించిన సాయిచంద్ మొదటి వర్ధంతిని జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి స్వగృహంలో శనివారం ఘనంగా నిర్వహించారు. నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పి.రమేష్ గౌడ్‌లు మాట్లాడుతూ తెలంగాణ ఉన్నంతవరకు సాయిచందు ప్రజలలో చిరస్థాయిగా నిలిచి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, కౌన్సిలర్స్ బండారు కృష్ణ, నాగన్న యాదవ్, నాయకులు ఉంగ్లం తిరుమల్, ప్రేమ్ నాథ్ రెడ్డి, రవిప్రకాష్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, నీలస్వామి, స్టార్ రహీమ్, సూర్యవంశం గిరి, చిట్యాల రాము, జోహేబ్ హుస్సేన్, ఎం.డి.గౌస్, వహీద్, తోట శ్రీను, రాజు, వగ్రాల రమేష్, రాజు , సిరిగిరి మన్నెం, సిరివాటి శంకర్ పాల్గొన్నారు. ఉద్యమ గాయకుడికి ఘననివాళులు : మలిదశ ఉద్యమ నాయకుడు గాయకుడు సాయిచంద్ కు బి.ఆర్.ఎస్ యువజన నాయకులు వగ్రాల రమేష్ ఘన నివాళులర్పించారు. బి.ఆర్.ఎస్ పార్టీ తరపున ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిన సమయములో తన ఆట పాటలతో యువతను చైతన్యం చేస్తూ తెలంగాణ రాష్ట్ర అవిర్భావం వల్లనే మన భవిష్యత్తు బాగుంటుందని నమ్మి ఉద్యమించిన సాయిచంద్ మొదటి వర్ధంతిని నిరంజన్ రెడ్డి స్వగృహంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు నిర్వహించారు.

## పోలీసు వాహనాలను కండిషన్లో ఉంచుకోవాలి : జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ శనివారం జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లోని గ్రౌండ్లో జిల్లా పరిధిలోని పెట్రోల్ కార్, ఎస్ హెచ్ఓ పోలీసు వాహనాలను పరిశీలించారు. వాహనాల మెయింటెనెన్స్ గురించి అడిగి తెలుసుకొని వాహనాలు ప్రతిరోజు శుభ్రపరస్తు కండిషన్ లో ఉంచుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..శాంతి భద్రతలు కాపాడడంలో పోలీసులకు వాహనాల ప్రాధాన్యత ఎంతో అవసరం ఉంటుందని పోలీస్ వాహనాలను ఏప్పుడు అందుబాటులో, కండిషన్లో ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ లు (డిఆర్ఏ) నాగేంద్రుడు, ఎస్ బి సిఐ రామ్ లాల్, ఆర్ ఐ నరసింహ,పోలీసు వాహన డ్రైవర్లు మొదలగువారు పాల్గొన్నారు.

## రైతుబంధు పథకంపై రైతుల సూచనలు సలహాలు



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం యన్మన్ గండ్ల కార్యాలయము ఆవరణంలో పీఏసీఎస్ అధ్యక్షులు మాడే మోని నర్సిములు అధ్యక్షతన ప్రత్యేక సర్వసభ్య సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు బంధు పథకం కింద లబ్ధి దారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్ మండల వ్యవసాయ అధికారి కృష్ణ కిషోర్ మానిటరింగ్ ఆఫీసర్ దివ్య డైరెక్టర్లు శశిధర్ రెడ్డి అంజయ్య కృష్ణయ్య, శ్రీనివాస్ గౌడ్ రాజు నాయక్ సీఈఓ హన్మంత్ అన్ని క్లస్టర్ల వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు రైతు సోదరులు పాల్గొని వారి సలహాలు సూచనలు ఇచ్చారు.

## ఎంపిడిఓ జబ్బర్ పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పి చైర్ పర్సన్ సరిత



**గద్వాల మేజర్‌న్యూస్:** జిల్లా పరిధిలోని ఉండవల్లి మండల ఎంపిడిఓ కార్యాలయంలో విధులు నిర్వహించిన పదవీ విరమణ పొందుతున్న మహ్మద్ జబ్బార్ పదవీ విరమణ కార్యక్రమంలో జెడ్పి చైర్ పర్సన్ సరిత హాజరైన్నారు. అనంతరం సరిత మాట్లాడుతూ మండల పరిషత్ అధికారిగా విధులు నిర్వహించి,తన సేవలను ప్రజలకు ప్రజాప్రతినిధులకు సేవలు అందించి పదవీ విరమణ పొందుతున్న అధికారి యొక్క సేవలు, రిటైమెంట్ అనంతరం పంచుకోవాల్సిన భాధ్యత మనపై ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు తదితరులు ఉన్నారు.

## నెంబర్ ప్లేట్ లేని వాహనాలకు వెంటనే నంబర్ ప్లేట్స్ వేసుకోవాలి : యస్ఐ వై.భాగ్యలక్ష్మి రెడ్డి



**మక్తల్ మేజర్ న్యూస్ :** జిల్లా యస్.పి యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మక్తల్ పట్టణంలో యస్.ఐ భాగ్యలక్ష్మి రెడ్డి ఆధ్వర్యంలో మక్తల్ పోలీసులు నెంబర్ ప్లేట్లు లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నెంబర్ ప్లేట్ లేని పది వాహనాలకు నెంబర్ ప్లేట్లు వేయించారు. ఈ సందర్భంగా యస్ ఐ భాగ్య లక్ష్మి రెడ్డి మాట్లాడుతూ నెంబర్ ప్లేట్ లేని వాహనాలకు వెంటనే నెంబర్ ప్లేట్లు వేయించుకోవాలని తెలిపారు. చాలా మంది వాహనదారులు నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలను నడుపుతున్నారని అలాంటి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. వాహనదారులు రోడ్డుపై వాహనాలను పార్కు చేయరాదు అని అన్నారు.

## పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు సన్మానం



**మక్తల్ మేజర్ న్యూస్ :** మక్తల్ మండల పరిధిలోని కర్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, పిఈటి,గా పని చేస్తున్న బి.రూప స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ పి.డి గా పదోన్నతి పొంది, అదే పాఠశాలలో పీడిగా జాయినింగ్ రిపోర్టును పాఠశాలకు నూతనంగా విచ్చేసిన గెజిటెడ్ హెడ్మాస్టర్ వెంకటయ్యకి జాయినింగ్ రిపోర్టును అందజేసినట్లు పాఠశాల పిడి బి.రూప విలేకరుల సమావేశంలో తెలిపారు.పీడిగా పదోన్నతి పొందిన బి.రూపను పాఠశాల హెచ్ యం ,వెంకటయ్య ఉపాధ్యాయులు ఎల్లప్ప ,నరేష్, నర్సప్ప, ప్రియాంక, మీరా, కృష్ణవేణి, పున్నమ్మ ,విద్యార్థులు అభినందించారు. కర్ని ఉన్నత పాఠశాలకు నూతనంగా విచ్చేసిన గెజిటెడ్ హెడ్మాస్టర్ వెంకటయ్యను ఆ పాఠశాల పిడి బి. రూప విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు బి.గోపాలం, ఉపాధ్యాయులు ఎల్లప్ప ,నరేష్ జి హెచ్ ఎం, వెంకటయ్యని ఘనంగా సన్మానించారు.

## మృతుడి కుటుంబానికి మేఘన్న చేయూత.!



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్:** శ్రీరంగాపురం మండల పరిధిలోని శేరుపల్లి గ్రామానికి చెందిన పెంటయ్య కుమారుడు దాసరి బాలస్వామి నిన్న అనారోగ్యంతో మరణించడం జరిగింది. అట్టి కుటుంబాన్ని ఓదార్చి ఆర్థిక సహాయం అందించవలసిందిగా ఎంఎల్ఏ మేఘారెడ్డి కాంగ్రెస్ నాయకులను ఆదేశించడం జరిగింది. మరణించిన కుటుంబానికి శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల యూత్ అధ్యక్షులు చిన్న గౌడు మరియు బాలయ్య చేతుల మీదుగా 5000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ యువత అధ్యక్షులు చిన్న గౌడు మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఈ కురుమన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్టు యాదవ్,మాజీ ఉపసర్పంచ్ బంగారు ఈశ్వరయ్య, కాంగ్రెస్ నాయకులు బాలయ్య, నాయకులు లిబంగారు పెంటయ్య, గౌని నరేష్ రెడ్డి, బొజ్జన్న, మల్లేష్ మరియు జుర్రు కురుమన్న కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొని నివాళులర్పించడం జరిగింది.

## మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని 20 వ వార్డుకు చెందిన మండ్ల ఈశ్వరమ్మ శనివారం మరణించింది. స్థానిక కౌన్సిలర్, వైస్ చైర్మన్ పాకనటి కృష్ణయ్య ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కి సమాచారం ఇవ్వగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మృతురాలి కుటుంబ సభ్యులకు రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయచందర్ , కౌన్సిలర్ బి వెంకటేశ్వర్లు, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, తాడిపర్తి శంకరయ్యలు మరణించిన మండ్ల ఈశ్వరమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## సాయిచందు వర్ధంతి సందర్బంగా నివాళు లు అర్పించిన మాజీ మంత్రి, మాజీ ఎం.పి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** మలిదశ ఉద్యమ నాయకుడు, గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ సాయి చంద్ ప్రథమ వర్ధంతి సందర్భంగా జరిగిన సంస్మరణ సభలో మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి, మాజీ రాజ్య సభ సభ్యులు రావుల చంద్రశేఖరరెడ్డి పాల్గొని నివాళులు అర్పించారు. మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ పాలమూరు కరువు, ప్రజల దీనస్థితి గూర్చి పూర్తి అవగాహన కలిగిన సాయి చంద్ తమ ప్రాంత ప్రజల కష్టాలు పోవాలని తన ఆట పాటలతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు క్రియాశీలక పాత్ర పోషించిన తీరు మరువలేనిదని అన్నారు. చట్ట సభలలో అడుగుపెట్టాలి అన్న తన కోరిక తీరక ముందే మనల్ని విడిచి వెళ్ళడం బాధ కలిగించిందని, మన ప్రాంత వాసిగా రజినీ సాయిచంద్ కు అండగా ఉంటాం అని ఆయన అన్నారు. మాజీ ఎంపీ రావుల చంద్రశేఖరరెడ్డి సాయిచంద్ చిత్రపట్టానికి పూలమాల సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు.

## పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న పర్యవేక్షకులకు గెజిటెడ్ హోదా ఇవ్వాలి - తెలంగాణ పంచాయతీరాజ్ మినిస్ట్రీ రియల్ ఉద్యోగుల సంఘం సభ్యులు



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న పర్యవేక్షకులకు గెజిటెడ్ హోదా ఇవ్వాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ జిల్లెల చిన్నారెడ్డికి తెలంగాణ పంచాయతీ రాజ్ మినిస్ట్రీ రియల్ ఉద్యోగుల సంఘం సభ్యులు వనపర్తి జిల్లా తరపున శనివారం వినతిపత్రం అందజేశారు. చిన్నారెడ్డి స్పందిస్తూ ప్రభుత్వంపై ఆర్థిక భారం లేని ఈ అంశంలో ఆరు సంవత్సరాల క్రితం ఏపీలో గెజిటెడ్ హోదా ఇచ్చినా గాని ఇక్కడ ఎందుకు ఇవ్వలేదనీ, ఈ విషయంలో తప్పకుండా సంబంధిత మంత్రితో మాట్లాడి గెజిటెడ్ హోదా ఇప్పిస్తా అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు గట్టుమీది భానుప్రసాద్, కార్యదర్శి రషీద్, లక్ష్మీకాంత్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, విశ్వేశ్వర్ రెడ్డి విజయలక్ష్మి, రవి నారాయణ, భార్గవ్ రామ్ తదితర పర్యవేక్షకులు పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్ లేని వాహనాలకు వెంటనే నంబర్ ప్లేట్స్ వేసుకోవాలి: మాగునూరు ఎస్సై అబ్దుల్ ఖాదర్



**మాగనూరు మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు మాగనూరు మండల కేంద్రంలో లో %బా×% అబ్దుల్ ఖాదర్ ఆధ్వర్యంలో మగానూర్ పోలీసులు నెంబర్ ప్లేట్లు లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నెంబర్ ప్లేట్ లేని 12 వాహనాలకు నెంబర్ ప్లేట్లు వేయించాలని సూచించారు . పరిమిత వేగంలో వాహనాలు నడపాలి. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారికి సహకరించాలని ఎస్ఐ కోరారు.

## అంతయ్య ఆశయాలను కొనసాగిస్తాం : సిపిఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** ప్రజల కోసం పనిచేస్తున్న అంతయ్యను నాటి నక్సలైట్లు అతి కిరాతకంగా హతమార్చారని ఆయన భౌతికంగా దూరమైన ఆయన ఆశయ సాధనకు సిపిఎం నిరంతరం కృషి చేస్తున్నదని సిపిఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు అన్నారు అంతయ్య 32వ వర్ధంతిని సిపిఎం జిల్లా కార్యాలయంలో నిర్వహించారు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్ మండల కార్యదర్శి అశోక్ నాయకులు రామయ్య సత్యనారాయణ నరసింహ శ్రీనివాస్ శివరాం సురేష్ మనోహరాచారి తదితరులు పాల్గొన్నారు.

## సదాశిదగా మండల సర్వసభ్య సమావేశం - ఎంపీపీ పి.కామాలేశ్వేర్రావు



**వీపనగండ్ల. మేజర్ న్యూస్ :** పాలక ప్రభుత్వాలు ప్రజా శ్రేయస్సు కోసం అమలు చేసే ప్రతి కార్యక్రమం విజయ వంతం అయితేనే ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని ఎంపీపీ పానుగంటి కామాళేశ్వర్రావు అన్నారు. శనివారం వీపనగండ్ల మండల చివరి సర్వసభ్య సమావేశాన్ని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరుగతాయని నూతనంగా ఎన్నికయ్యే ప్రజాప్రతినిధులు మంచిగా పనిచేసి మంచిపేరు తెచ్చుకోవాలన్నారు.చివరి సమావేశం సాధశిదగా జరిగింది. సమావేశంలో గ్రామాలలో తాగునీటి సౌకర్యంతో పాటు సిసిరోడ్ల నిర్మాణం. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి కుళాయిలు ఏర్పాటు చేసి నీరు అందేలా చూశామని ఎంపీపీ. జడ్పీటీసీ మాధురికిరణ్ గౌడ్ అన్నారు. అనంతరం ఎంపీపీ. జడ్పీటీసీ. మండల కోఆప్షన్ సభ్యురాలు మౌలాన్ బీ రజాక్ తో పాటు ఆయాగ్రామాల ఎంపీటీసీలు భాస్కర్ రెడ్డి. ఈశ్వారమ్మ. పి. రాముడు. పార్వతి రాజ్యానాయక్ లను శాలువా పూలమాలలతో సన్మానించి జ్ఞాపికలను ఎంపీడీఓ శ్రీనివాసరావు సిబ్బంది అందజేశారు. కార్యక్రమానికి వచ్చిన సర్పంచుల సంఘం మండల మాజీ అధ్యక్షుడు వంగూరు నరసింహారెడ్డి. బిఆర్ స్ మండల పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణగౌడ్ లు పాలక వర్గ సభ్యులను శాలువా శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఎంపీపీ. జడ్పీటిసి లను కోఆప్షన్ సభ్యురాలు శాలువా పూలమాలతో సన్మానించి పదవికాలంలో ఎంపీటిసిలతో సమానంగా ఎలాంటి బేదాభిప్రాయం లేకుండా చూసిన ఎంపీపీకీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి రాజశేఖర్. ఎంఈఒ లక్ష్మణ్ నాయక్. ఎఒ డకేశ్వేర్ గౌడ్. ఎపిఒ శేఖర్ గౌడ్. పంచాయతీ కార్యదర్శులు. ఉపాధి టిఎలు. ఎఫ్ఎలు పాల్గొన్నారు.

## తిరుమలనాథ స్వామి దేవాలయాన్ని అభివృద్ధి పరచాలి - వినతిపత్రం అందజేసిన బీజేపీ నాయకులు



**వనపర్తిటౌన్, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రానికి అతి సమీపంలో 200 సంవత్సరాల చరిత్ర కలిగిన పురాతన శ్రీ తిరుమలనాథ స్వామి దేవాలయాన్ని అభివృద్ధి పరచాలని పట్టణ బిజెపి అధ్యక్షుడు బచ్చు రాము ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్ డా.జి.చిన్నారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరచాలని, పార్క్, కళ్యాణ మండపం ఏర్పాటు చేయాలని, తిరుమలయ్య క్రాస్ రోడ్డులో శ్రీ ఆంజనేయస్వామి 58 అడుగల విగ్రహం ఏర్పాటుకు 5 గుంటల భూమి కేటాయించాలని కోరారు. ప్రతి ఏటా భక్తుల సంఖ్య పెరుగుతున్నదని, భక్తుల కోర్కెలను తీరుస్తున్న తిరుమలనాథుడి దేవాలయానికి భక్తుల సందర్శన పెరుగుతూనే ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి మాజీ కౌన్సిలర్ సుమిత్రమ్మ, జిల్లా మహిళా అధ్యక్షురాలు అశ్విని రాధా ,కల్పన, కవిత, సుగురు లక్ష్మి, కవిత, బిజెపి వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి రాయనసాగర్, పీఎం రాము, విజయ సాగర్, అనిల్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

## గోపాలపేట పాఠశాల ఎంతో చారిత్మకమైనది -ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట పాఠశాల ఎంతో చారిత్మకమైన స్థలమని ఈ పాఠశాలలో చదువుకున్న ఎందరో విద్యార్థులు ప్రజ్ఞావంతులైన గురువులుగా మంచి విద్యావంతులుగా తీర్చిదిద్దిన స్థలమని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు అన్నారు శనివారం నాడు ఒకేషనల్ ఇన్స్ట్రక్టర్గా పాఠశాలలో పనిచేసే ఉద్యోగపదవి విరమణ చేస్తున్న పరమేశ్వర చారి పదవి విరమణ కార్యక్రమానికి వచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడారు విద్యతోపాటు వృత్తి విద్య విద్యార్థులకు ఎంతో అవసరమని ఆత్మస్థైర్యాన్ని పెంచుతుందని ఆయన వివరించారు వృత్తిలో ఎలాంటి కళంకం లేకుండా తనకంటూ ప్రత్యేక స్థానం విద్యార్థుల మధ్య ఏర్పరచుకోవడం అతని దీక్షకు పట్టుదలకు నిదర్శనమని పరమేశ్వర చారి తో పాటు అతని కుటుంబ సభ్య లు ఆయురారోగ్యా ఆచార్యులతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆకాశించారు అనంతరం శాలువ తో సన్మానించారు ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి హెచ్‌ఎం రమాకాంత్ ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

## అతిథి అధ్యాపకుల నియామకానికై దరఖాస్తుల ఆహ్వానం

**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోని మహిళా డిగ్రీ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను వివిధ సబ్జెక్టుల వారిగా అతిథి అధ్యాపకుల నియామకాల కోసం దరఖాస్తుల ఆహ్వానించడం జరుగుతుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (కో- ఎడ్) లో ఆంగ్లం -1, తెలుగు-1, చరిత్ర -1, , రాజనీతి శాస్త్రం- 1, కంప్యూటర్స్-2, ఖాళీలు ఉన్నాయని, అలాగే ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఆంగ్లం-3, తెలుగు-2, వృక్షశాస్త్రం-1, కంప్యూటర్స్-2 ఖాళీలు ఉన్నాయని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆత్మకూరులో తెలుగు-1, గణితం-1, జంతుశాస్త్రం-1, కంప్యూటర్స్-1 ఖాళీలు ఉన్నాయని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల పెబ్బేరు నందు ఆంగ్లం-1, చరిత్ర-1, అర్థ శాస్త్రం-1 ఖాళీలు ఉన్నాయని, ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను జూలై 3వ తేదీలోగా ఆయా కళాశాలలో సమర్పించాలని, డెమో , ఇంటర్వ్యూలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (కో- ఎడ్) లో జూలై 5న ఉదయం 11 గంటల నుండి నిర్వహించడం జరుగుతుందని, అభ్యర్థులు తమ ఒరిజినల్ ధృవపత్రాలతో హాజరుకావాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల(కో- ఎడ్) ప్రిన్సిపాల్ డా. ఎన్ . శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంబంధిత సబ్జెక్ట్ లో కనీసం 55 మార్కులు ఉండాలని,( ఎస్సీ/ఎస్టీ కనీసం 50 మార్కులు ఉండాలి) సంబంధిత సబ్జెక్ట్ లో పిహెచ్. డి, నెట్ , సెట్ అర్హతలు, బోధన అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడునని ఆయన తెలిపారు.

## ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అభివృద్ధికి 50 లక్షల నిధులు మంజూరు

**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జర్నల్ ఆసుపత్రి అభివృద్ధి నిర్మాణాలకు, మరియుఆసుపత్రి పరికరాల కోసం గాను రూ. 50 లక్షల నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి?జూపల్లి కృష్ణారావు కు ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రఘు కృతజ్ఞతలు తెలిపారు. గురువారం కలెక్టరేట్లో నిర్వహించిన అభివృద్ధి పనుల సమీక్షలో మంత్రి జూపల్లి కృష్ణారావు ఆసుపత్రి అభివృద్ధికి 50 లక్షలు ప్రకటించి, శనివారం నిధులను విడుదల చేసినందుకు ప్రభుత్వ జర్నల్ ఆస్పత్రి తరపున మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రఘు నేడు ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు.

## నేడు సర్వసభ్య సమావేశం

**చారకొండ: మేజర్‌న్యూస్:** చారకొండ మండల కేంద్రంలో ప్రాథమిక సహకార సంఘం సొసైటీ సర్వసభ్య సమావేశం ఆదివారం పిఎసిఎస్ చైర్మన్ జిల్లా గురువయ్య గౌడ్ అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు సీఈవో వెంకటయ్య శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఈవో వెంకటయ్య మాట్లాడుతూ సర్వసభ్య సమావేశానికి సంఘం సభ్యులతో పాటు ఏవో ఏఈవోలు హాజరు కావాలని అన్నారు. సమావేశానికి ముఖ్య అతిథిగా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హాజరవుతున్నట్లు సీఈఓ వెంకటయ్య తెలిపారు.

## అంగన్‌వాడీ విద్యార్థులకు నైపుణ్య విద్యను నేర్పాలి

### - చిన్నారుల సమగ్ర అభివృద్దే లక్ష్యంగా అంగన్వాడీ టీచర్లకు ప్రత్యేక శిక్షణ



**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** నూతన జాతీయ విద్యా విధానం 2020 పూర్వ ప్రాథమిక విద్యపై అంగన్వాడీ టీచర్లకు మూడు రోజుల పాటు శిక్షణ ఇచ్చారు. మండల పరిధిలోని బలిజపల్లి హై స్కూల్లో ఆయా గ్రామాల్లోని అంగన్వాడీ లు శిక్షణలో పాల్గొన్నారు. పిల్లలు సమగ్ర అభివృద్ధి , మేధో వికాసం, ఆటపాటల ద్వారా విద్య నేర్పించడం కొత్త కరికులం ప్రకారం 3 నుంచి 8 సంవత్సరాల వారికి ఒకే సబ్జెక్టు పై విద్యను నేర్పిస్తున్నట్లు ట్రైనర్స్ నారాయణమ్మ, రామచంద్రమ్మ, రాఘవేంద్రమ్మ, యాదమ్మ లు తెలిపారు. సాంస్కృతిక పరిజ్ఞానం, రసస్వాదన ద్వారా 2030 వరకు పూర్వ ప్రాథమిక విద్యను విద్యార్థులకు నేర్పించనున్నట్లు వారు తెలిపారు. ముఖ్య అతిథులుగా అంగన్వాడీ సూపర్‌వైజర్ లు సుధా, ఈదమ్మ, ఆర్డీఎస్ నిర్వాహకురాలు చిన్నమ్మథామస్, సిబ్బంది రేణుక, రమాదేవి, పార్వతి, ఉన్నారు.

## ప్రైవేట్ ఆస్పత్రులను తనిఖీ చేసిన జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి

### - 3 ఆస్పత్రులకు నోటీస్‌లు జారీ






**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** రాష్ట్ర వైద్య ,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఆరోగ్య శాఖ కార్యదర్శి ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ నేతృత్వంలో శనివారం జిల్లాలోని పలు ప్రైవేట్ ఆస్పత్రులను తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో రిజిస్ట్రేషన్ ఉన్నవి లేనిది, హాస్పిటల్స్ వారి సేవల ధరల పట్టికను తెలుగులో ఇంగ్లీషులో ఉంచారా లేదా, అగ్నిమాపక పరికరాలకు సంబంధించిన చర్యలు తీసుకున్నారా లేదా పరిశీలించారు. ధరల పట్టిక లేని మూడు హాస్పిటల్స్ కి నోటీసులు ఇవ్వడం జరిగినది. జిల్లాలో 416 మంది ఈ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ కింద రిజిస్ట్రేషన్ చేసుకుని క్లినిక్స్, హాస్పిటల్స్, ల్యాబ్స్, డెంటల్, ఫిజియోథెరపీ, స్కానింగ్ సెంటర్ లను నడుపుచున్నారు. ఈ సెంటర్లలో సేవలు పొందే వ్యక్తులకు వాటి ధరల గురించి స్పష్టంగా అర్థం కావాలని ఇంత ఖర్చు పెట్టి వీరి దగ్గర చూపించే దానికంటే ప్రభుత్వంలో ఉచితంగా ఇవే సేవలు పొందవచ్చని ప్రజలకు అవగాహన కొరకు ఈ ధరల పట్టికలను కచ్చితంగా ఏర్పాటు చేయాలని సూచించారు. గత రెండు నెలలుగా నిర్వహించిన తనిఖీల్లో ఇప్పటివరకు 40 మందికి నోటీసులు ఇవ్వడం జరిగినది. ఇందులో ప్రధానంగా 60 శాతం పైగా సిజేరియన్ సెక్షన్ ద్వారా కాన్పులు చేసిన వారికి, ధరల పట్టికలు లేని వారికి, ఎలాంటి శిక్షణ లేనివారు హాస్పిటల్లో పనిచేస్తున్నందుకు ఆర్ఎంపీలు బోర్డుపై డాక్టర్ అని రాసుకున్నందుకు, పడకలు ఉన్నందుకు నోటీసులు ఇవ్వడం జరిగినది. ఐదు మంది ఆర్ఎంపీల క్లినిక్స్ మూసి వేయడం కూడా జరిగినది. ఈ తనిఖీలలో డా. భాస్కర్ నాయక్ ప్రోగ్రాం అధికారి, డాక్టర్ తిరుపతిరావు డెమో, సుభాష్,చక్రపాణి పాల్గొన్నారు.

## పప్పు దినుసులతో సంపూర్ణ ఆరోగ్యం : ఎమ్మెల్యే డా.రాజేష్ రెడ్డి




**బిజినపల్లి మేజర్ న్యూస్ :** పప్పుదినుసులతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని దేశంలో విస్తారంగా వ్యవసాయ సాగు అత్యధికంగా రైతాంగం కలిగిన ఈ ప్రాంతంలో కందిపప్పును దిగుమతి చేసుకోవడం జరుగుతుందని రైతాంగం విస్తారంగా కందిపప్పును పండించి ఏగుమతి చేసే వరకు ఎదగాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్‌రెడ్డి సూచించారు. శనివారంనాగంకర్నూల్ నియోజకవర్గంలో గల పాలెం గ్రామంలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు నేషనల్ కో-ఆపరేటివ్ కన్స్యూమర్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రైతులు పంటలపై దృష్టి సారించకపోవడం వల్ల పప్పు దినుసుల ఉత్పత్తి తగ్గిపోయి దిగుమతి చేసుకునే స్థాయికి దిగజారడం జరిగిందని దిగుమతి చేసుకున్న అనవసర తిండి తినడం వల్ల రోగాలకు గురి కావడం జరుగుతుందని తెలిపారు. రైతులకు కంది బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏడీఆర్ మల్లారెడ్డి ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రభాకర్ రెడ్డి భరత్ భూషణ్ రావు ప్రిన్సిపాల్ సైంటిస్ట్ డాక్టర్ వాణిశ్రీ ఏ డి ఏ పూర్ణచందర్ రెడ్డి ఛానల్ పార్ట్నర్స్ రవిచంద్ర సురేష్ పాల్గొన్నారు.

## చెట్టు ఢీకొట్టిన అనూస్ పాఠశాల బస్సు, మద్యం మత్తులో బస్సు డ్రైవర్










**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్:** వనపర్తి జిల్లా కేంద్రంలోని అనూస్ అకాడమీ హై స్కూల్‌కు చెందిన బస్సు శనివారం సాయంత్రం వనపర్తి మండలం రాజనగరం శివారులోని బాప నిగెరి మూలమలుపు దగ్గర ప్రమాదానికి గురైంది. విద్యార్థుల తల్లిదండ్రుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. వనపర్తిలోని అనూస్‌పాఠశాల నుంచి 22 మంది విద్యార్థులతో పాఠశాల బస్సు సాయంత్రం 5 గంటల సమయంలో మనిగిల్ల కు బయలుదేరింది. మనిగిల్ల గ్రామానికి చెందిన పాఠశాల బస్సు డ్రైవర్ కొండా వేణుగోపాల్ రెడ్డి మద్యం మత్తులో అతివేగంగా వచ్చి బాపనిగేరి సమీపంలో ఉన్న చింత చెట్టును బలంగా ఢీకొట్టడంతో బస్సు పెద్ద ఎత్తున ధ్వంసం కావడంతో పాటు బస్సులో ఉన్న నలుగురు విద్యార్థులు స్వల్ప గాయాలతో బయట పడ్డారు. అచ్యుతాపురం గ్రామానికి చెందిన 8వ తరగతి విద్యార్థిని శ్రీవల్లి, 6వ తరగతి శ్రీకారుణ్య లకు గాయాలు కావడంతో వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారితో పాటు మరో ఇద్దరు విద్యార్థులకు కూడా గాయాలయ్యాయి. బాపనిగేరి సమీపంలో మూలమలుపు ఉండటంతో అది గమనించకుండా డ్రైవర్ అజాగ్రత్తగా బస్సు నడుపుతూ ప్రమాదానికి కారణమయ్యాడు. ప్రమాదం తృటిలో తప్పడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.గతంలో దాదాపు 10 సంవత్సరాల క్రితం మనిగిల్ల గ్రామానికి చెందిన నరేందర్ గౌడ్ అనే వ్యక్తి పాఠశాల బస్సుకు డ్రైవర్ గా పని చేసేవాడు. రెండు , మూడు వేలు అదనంగా జీతం ఇవ్వాలని కోరడంతో పాఠశాల యాజమాన్యం అతనిని డ్రైవర్ ఉద్యోగం నుంచి తొలగించినట్లు తెలిసిందే. పాఠశాల యాజమాన్యానికి ఫీజులపై ఉన్న మమకారం విద్యార్థుల ప్రాణాల పట్ల లేదని, రెండు, మూడు వేల రూపాయలకు కక్కుర్తి పడి అనుభవం లేకపోగా మద్యం అలవాటు ఉన్న డ్రైవర్ ను విధుల్లోకి తీసుకోవడం వల్ల ఈ ప్రమాదానికి పాఠశాల యాజమాన్యం కారణమైందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

## వాగ్దేవి కళాశాలలో సీపీఆర్ పై అవగాహన సదస్సు నిర్వహణ




**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** వాగ్దేవి జూనియర్ కళాశాలలో చదువు తున్న బైపీసీ విద్యార్థులకు కార్డియాలజిస్ట్ డాక్టర్ ప్రణవ్ మరియు పల్మనాలజిస్ట్ డాక్టర్ నితిన్ కుమార్ రెడ్డిలు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రణవ్ మాట్లాడుతూ, ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ చదువులో రాణిస్తూ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సి పి ఆర్ గురించి మరియు గుండెకు సంబంధించిన విషయాల గురించి విద్యార్థులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. డాక్టర్ నితిన్ కుమార్ రెడ్డి ఊపిరితిత్తుల గురించి విద్యార్థులు అడిగిన సందేహాలను నివృత్తి చేస్తూ తీసుకునే ఆహార పదార్థాల గురించి మరియు విద్యార్థులు తీసుకునే ఒత్తిడి గురించి వివరించారు .కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, మనకు జన్మనిచ్చేది అమ్మ పునర్జన్మ నిచ్చేది డాక్టర్ అని డాక్టర్ వృత్తి ఎంతో పవిత్రమైనదని ప్రజలకు కనిపించే దైవం డాక్టర్ అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐఐటి నీట్ అకాడమీ ఇన్చార్జ్ పావని రెడ్డి , జువాలజీ హెచ్ ఓ డి షాకీర్ , అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :

హన్వాడ, అడ్డాకుల, భూత్పూర్, మూసాపేట, కౌకుంట్ల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757